లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 12 వెల : 6.50

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్


## వజ్రాభరణాల వేడుక!

అన్ని షోరూంలలో

క్యారెట్‌కు రూ.4000 తగ్గింపు

రూ.62000 రూ.58000




V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

### తయారీధరకే వజ్రాభరణాలు

మార్కెట్‌లోని ఇతర షోరూంలతో మా డిజైన్లను, ధరలను పోల్చిచూస్తే సంభ్రమాశ్చర్యానికి గురవుతారు! మునుపెన్నడూ చూడనిస్థాయిలో విస్తృతశ్రేణి వజ్రాభరణాల కలెక్షన్లు. హారం, నెక్లెస్, చోకర్లు, గాజులు, జుమ్కీలు, ఉంగరాలు.. ఇంకా ఎన్నెన్నో ప్రత్యేకమైన డిజైన్లు.



### మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

### నాణ్యత సర్టిఫికెట్

షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

### కలర్ & క్లారిటి

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

### ఎక్స్ఛేంజ్ పాలసి

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

బంగారం • వజ్రం • వెండి

KIRAN'S LIFE STORY
https://youtu.be/YxLdltxfQN4

# బంగారు నగలు కొనే విధానంలో మార్పు రావాలి!

మీరు కష్టపడి సంపాదించిన డబ్బుతో నగలు కొంటున్నారు. అందువల్ల తగిన సమయం కేటాయించి కొనండి.
లలితా జ్యువెల్లరిలో ఎస్టిమేట్ స్లిప్ మరియు మొబైల్ ఫొటో తీసుకుని నాలుగైదు షోరూంలలో పోల్చి చూడండి.
ఎక్కడ తక్కువ ధరకు లభిస్తుందో అక్కడ కొనండి. అధిక తరుగుకు, అధిక ధరలకు స్వస్తి పలకండి.

**చెయిన్, గాజులు, నెక్లస్, చోకర్స్, హారం, వంకీ, ఒడ్డాణం, ఉంగరాలు, కమ్మలు, జుమ్కీలుతో పాటు పలురకాల నగలు లక్షలాది సంఖ్యలో మా కొత్త షోరూంలలో ఉన్నాయి.**

11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

## ధన వందనం

**బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం**

ఏ నగ అయినా కానీ
**50% తరుగు (V.A.) లేదు**

ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో
**50% బోనస్**

చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

**ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!**

**100% V.A. లేదు!**

5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

**99%**
**వెండి వస్తువులకు తరుగు లేదు!**



**లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్**

BIS 916 హాల్‌మార్క్ | లక్షలాది డిజైన్లు!

Lalithaa®
www.lalithaajewellery.com
Customer Care
90 99 999 916

వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. అనకాపల్లి: 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
సూళ్లూరుపేట: 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. గూడూరు: 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
నెల్లూరు: 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.

హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్- అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
సోమాజిగూడ- 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
కూకట్‌పల్లి- 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
చందానగర్ - 2-132, ఇన్ఫినిటీ మాల్ ఫోన్: 7799775815
నిజామాబాద్: ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 144, పేజీలు : 12 వెల : 6.50

**2050 నాటికి 130 కోట్ల మందికి డయాబెటిస్**

**ఒడిశా దుర్ఘటన.. 5గురు అధికారులపై వేటు**


అమెరికన్ కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## విభిన్న జాతుల విశిష్ట మాలిక.. అమెరికా

### భారతీయ మూలాలున్నవారు ఇక్కడ లక్షల్లో..

### చరిత్ర సృష్టించిన కమలా హ్యారిస్

### ఉభయసభల ప్రసంగంలో ప్రధాని మోడీ

### మోడీ ప్రసంగాన్ని ఉత్సుకతతో ఆలకించి చప్పట్లు చరిచిన చట్టసభల సభ్యులు

**వాషింగ్టన్‌డిసి:** అమెరికా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విభిన్న జాతులను అక్కున చేర్చుకుని సమానత్వం పాటించిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అమెరికా కలల్లో వారిని భాగస్వాములు చేసిందన్నారు. భారతీయ మూలాలున్న లక్షలమంది అమెరికాలో ఉన్నారని, వారిలో కొందరు ఈసభలో ఉన్నారన్నారు. నావెనుక ఉన్న వ్యక్తి కమలా హ్యారిస్ చరిత్ర సృష్టించారని అన్నారు. అమెరికా కాంగ్రెస్ ఉభయసభల నుద్దేశించి ప్రధాని మోడీ గంటసేపుపైగా ప్రసంగించారు. ఆయన భిన్నమైన అంశాలను ప్రస్తావించారు. ప్రసంగంలో అనేకసార్లు సభ్యులు లేచి నిలబడి చప్పట్లు చరిచారు. రాజకీయ నాయకులుగా విభేదాలు ఉండవచ్చని కానీ దేశానికి సంబంధించి ఒకే స్వరంతో ఉండాలన్నారు. ఆలోచనలు ≫11

## బిజెపిపై సమర శంఖారావం



# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

### మహాకూటమి తొలి భేటీ నిర్ణయం

### తదుపరి సమావేశం వచ్చేనెల సిమ్లాలో

### ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలన్న ఆప్

### వేర్వేరు ప్రణాళికలతో సమైక్యంగా ముందుకు: ఖర్గే

### బిజెపిని గద్దె దించడమే మా ప్రణాళిక: మమత


శుక్రవారం పాట్నాలో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీష్, లాలూ యాదవ్

**పాట్నా, జూన్ 23:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసి ఓడించి మహాకూటమి ప్రభుత్వం ఏర్పాటుదిశగా ముందుకు సాగాలని విపక్ష ఐక్యకూటమి నిర్ణయించింది. శుక్రవారం పాట్నాలో జరిగిన 17 పార్టీల అధినేతల సమావేశంలో 2024 లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కోవాలని, బిజెపిని కట్టడిచేసేందుకు అభిప్రాయభేదాలను పక్కనపెట్టాలని సూచించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమావేశంలో 17 పార్టీల నాయకులు వారి వారి అభిప్రాయాలు వ్యక్తం చేసారు. సమిష్టిపోరాటానికి స్పష్టమైన ప్రణాళికతో మరోసారి కూటమి సమావేశం జరుగుతుందని, సామరస్యవాతావరణంలో సమావేశం జరిగిందని, నేతలు మంచి అభిప్రాయాలు వ్యక్తంచేసారని బీహార్‌సిఎం నితీష్‌కుమార్ పేర్కొన్నారు. 17 పార్టీలు సమష్టిగా పోరాడి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని నిర్ణ ≫11

## అర్హులకు సంక్షేమ ఫలాల కోసమే

# జగనన్న సురక్ష

### లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

### 'జగనన్నకు చెబుదాం'కు అనుసరణే తాజా కార్యక్రమం

### 'నవరత్నాలు' ద్వారా రూ.2.16కోట్ల మందికి లబ్ధి

### జులై1 నుంచి సురక్ష క్యాంపులు: సిఎం జగన్


శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వర్చువల్‌గా జగనన్న సురక్షను ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని అమలులోకి తీసుకుని వచ్చినట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. రేషన్ కార్డులు, పెన్షన్లు కోసమే అందించగలుగుతున్నామ న్నారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని సీఎంజగన్ లాంఛనంగా ప్రారంభించారు. వర్చువల్ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తరువాత ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఎంఎల్ఎలతో ఈ సందర్భంగా ≫11

### కడపలో పట్టపగలే దారుణం..

## కత్తులతో పొడిచి వైఎస్సార్సీ కార్యకర్త హత్య

### భూ తగాదాలు, సెటిల్‌మెంట్లే కారణమా?

**కడప క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రి సొంతజిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో శుక్రవారం ఉదయం దారుణం చోటు చేసుకుంది. పట్టపగలే కడప నగరం సంధ్యా సర్కిల్‌లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చిన్న నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి(42)ని గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఇతను రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ ఘటన కడపలో తీవ్ర కలకలం రేపింది. పట్టపగలే నలుగురు వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో దాడి చేయడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా భయబ్రాంతులకు గురయ్యారు. దాడి జరుగుతున్న సమయంలో ఏమి చేయాలో తెలియక భయంతో పరుగులు తీశారు. ఇటు స్థానికులు, అటు పోలీసులను ఒక్క సారి ఉలిక్కిపడేలా చేసింది. వివరాల్లోకి వెళ్తే.. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డి పల్లెకు చెందిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైసీపీ కార్యకర్తగా పని చేస్తున్నాడు. ఇతను కడప నగరంలోని మారుతీనగర్‌లో గత 12 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. శ్రీనివాసులు రెడ్డికి మరో వర్గానికి చెందిన వారితో భూ తగా దాలో మనస్పర్థలున్నాయి. ≫11

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### రాష్ట్ర వ్యాప్తంగా 63.10శాతం మంది ఉత్తీర్ణత

**విజయవాడ,జూన్23, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈనెల రెండు నుంచి 10వ తేదీవరకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను కేవలం 12రోజుల వ్యవధిలో విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.87 లక్షల మంది విద్యార్థులుసప్లిమెంటరీ పరీక్షలురాసారు. వీళ్ళలో 118588మంది విద్యార్థులు పరీక్షలు పాసయ్యారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి ఈ విషయాన్ని తెలియజేసారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత శాతం 63.10శాతంఉంది. 110210మంది బాలురు పరీక్షలు రాయగా 65372 మంది ఉత్తీర్ణులయ్యారు. 77713మంది బాలికలు పరీక్షలు రాయగా వారిలో 53216 మంది పరీక్షలు పాసయ్యారు. ఈ పరీక్షలో బాలురకంటే 9.16శాతంమంది బాలికలు అధికంగా ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఫలితాల్లో అత్యధికంగా ప్రకాశంలో 91.21శాతంఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా కృష్ణాజిల్లాలో 40.56 శాతం ఉత్తీర్ణతను సాధించారు. టెన్త్‌అడ్వాన్స్‌డ్ సప్లిమెంటీ ఫరీక్షల ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

### ప్రపంచ స్థాయిలో

## పాఠశాల విద్యార్థులు

### ఇటిఎస్‌తో సర్కార్ ఒప్పందం

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ స్థాయి విద్యా విధానాన్ని(గ్లోబల్ ఎడ్యుకేషన్) ప్రభుత్వ పాఠశాలల్లోకి అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యారంగంలో మరో విప్లవాత్మక అడుగుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంలో శిక్షణ, నిర్వహణలకు ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీస్(ఈ టీఎస్)తో రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్ సమ క్షంతో ఒప్పందం చేసుకుంది. ఈటీఎస్ తరపున సీఆరోవో లీజో సామ్ ఒమెన్, సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ ప్రభుత్వం తరపున సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావులు ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన మాట్లాడతూ ప్రభుత్వం పేద విద్యార్థు లకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పూర్వ ప్రాథమిక వ్యవస్థ నుంచే అను హ్యమైన మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మూడవ తరగతి నుంచి విద్యార్థులకు సబ్జెక్ట్ టీ చర్లతో బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులకు 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు అంది స్తున్నట్లు తెలిపారు. టోఫెల్‌తో ఒప్పందంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అం తర్జాతీయ స్థాయి విద్య ≫11

# ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

### రూ.861కోట్ల విరాళాలు, రూ.603కోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు




### శ్రీవాణి ట్రస్ట్ విరాళాలపై శ్వేతపత్రం

### తిరుమలలో టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నూతన ఆలయాల నిర్మాణం, పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ కోసం ఏర్పాటుచేసిన "శ్రీవాణిట్రస్ట్"విరాళాలు, డిపాజిట్లు, వ్యయంచేసిన నిధులవివరాలపై సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేశారు. 2019వ సంవత్సరం నుంచి గత మేనెలాఖరు వరకు శ్రీవాణి ట్రస్ట్‌కు 861 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో రాగా, ఇందులో 603కోట్లు రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్లు రూపంలో ఉన్నాయి. డిపాజిట్లపై 36కోట్ల రూపాయలు వడ్డీ లభించగా ఇందులో దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణానికి 120కోట్ల రూపాయలు వ్యయం చేశారు. శ్రీవాణిట్రస్ట్ విరాళాలపై, నిధుల వ్యయంపై రూపొందించిన శ్వేతపత్రాన్ని శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాకు విడుదలచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ ధర్మకర్తలమండలి తీర్మానం 388 ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్‌సి, బిసి, గిరిజన, మత్స్యకారుల నివాసముంటున్న ప్రాంతాల్లో నూతన ఆలయాలు నిర్మించడం, పురాతన దేవాలయాల పునరుద్ధరణ, చిన్నఆల యాల (భజన మందిరాలు)నిర్మాణానికి తోడ్పాటు అందించే ప్రధాన లక్ష్యంతో శ్రీవాణికి 10వేల రూపాయలు విరాళమిచ్చిన దాతలకు ఒకసారి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని, 500 రూపాయలు దర్శన టిక్కెట్ వసూలు చేయా లని నిర్ణయించిందన్నారు. 2019వ సంవత్సరం నుండి ట్రస్ట్ కార్యాచరణ ప్రారంభమైందన్నారు. ఈ ఏడాది మే నెల 31వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భక్తులు 861కోట్లు రూపాయలుపఐగా విరాళాలు అందించారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 8.25లక్షలమంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు 93కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి 10 లక్షల రూపాయలతో 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమో దం తెలిపామన్నారు. వీటిలో 1,953 ఆలయాలను రాష్ట్ర దేవాదాయశాఖ, 320 ఆల యాలను సమరసత సేవా ఫౌండేషన్ నిర్మిస్తున్నాయని వివరించారు.

**పూర్తి పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ:** హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోందని, శ్రీవాణిట్రస్ట్‌ను కూడా పారదర్శకంగా నిర్వహిస్తున్నామనడానికి తార్కాణమే శ్వేతపత్రం విడుదల చేయడం జరిగిందని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధర ఆరోపణలపై నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఆలయాల నిర్మాణానికి ,దళారీ వ్యవ స్థను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్‌లో దర్శన విధానాన్ని ప్రారంభిం చామన్నారు. 70మంది దళారులను అరెస్టుచేసి, దళారులపై 214 కేసులు నమోదు చేశామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు భక్తులుఇచ్చిన విరాళాలకు రెండు రశీదులు ఇస్తున్నామని వివరించా ≫11



## టైటాన్ అన్వేషణా విషాదాంతమే

### ఐదుగురు సాహసయాత్రికులూ మృతి



శుక్రవారం పి.గన్నవరంలో అభిమానుల మధ్య పవన్

## అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం మారాలి

### అంబాజీపేట, పి.గన్నవరంలో పవన్

### వారాహి యాత్ర కొనసాగించిన జనసేనాని

**అంబాజీపేట (పి.గన్నవరం)జూన్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పాలించే నాయకుడు భాధ్యతగా లేకుంటే అవినీతి, అరాచకం రాజ్యమేలుతుందని, వైసీపీ ప్రభుత్వం కళ్ళకు గంతలు కట్టుకుని పాలన సాగిస్తూ అంతా మంచే జరుగుతుందని మురిసిపోతోందని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 14 నుండి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో చేపట్టిన వారాహి యాత్రలోభా గంగా అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకూ శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా వీర మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా పి.గన్నవరంలో జనసేనాని పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభు త్వంపై తీవ్ర విమర్శలు చేసారు. రాష్ట్రంలో అభివృద్ధిని విస్మరించి పాలన చేసిందని, గూం డాలను, రౌడీ లను పోషిస్తూ అరాచకం సృష్టిస్తోందని దుయ్యబట్టారు. అంకుశంగా గుచ్చేవాడు ≫11

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# 'వ్యయం' మూరెడు..!

శక్తికి మించిన సహాయంకానీ, సహకారం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరంకాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువైంది. ఏదోఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థికపరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికి కానీ ఏదో ఒకనాటికి చేతులెత్తకతప్పదు. దివాలాపట్టే పరిస్థితులు ఏర్పడతాయి. ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువబెట్టుకోవడం, అమ్ముకోవడం. అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిణమిస్తుంది. ఒకరకంగాసమాజ బహిష్కరణకు గురైనట్లే. ఆ పరిస్థితే ప్రభుత్వానికి వస్తే ఎలాఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. అంతెందుకు పొరుగున్న శ్రీలంక పరిస్థితి ఏమైందో ప్రత్యక్షంగా చూశాం. దేశంలో అనేక రాష్ట్రాలు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నాయి. కార్యక్రమాలకుహద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకదశలో అప్పు పుట్టడమే విజయం సాధించినట్లు ఉత్సవాలు చేసుకుంటున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలోని అనేక రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీయే యేటా వేలాది కోట్ల రూపాయలు కడుతున్న రాష్ట్రాలు లేకపోలేదు. అటు కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు తేవడంలో ఏమాత్రం వెనుకబడి లేదనే విషయం పెరుగుతున్న అప్పులు వెల్లడిస్తున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచంలోని ఎన్నోదేశాలు అప్పుల బాటలోనే పయనిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం కోసం అప్పులు చేశారంటే అర్థం చేసుకోవచ్చు. దానికి ఒక పరిమితి ఉంటుంది. కొన్ని పరిస్థితుల్లో ఖర్చు పెరిగిపోతుంది. ముఖ్యంగా కొవిడ్ సంక్షోభ సమయంలో దేశాలు, ఆదాయాలను మించి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా రుణభారం పెరిగిపోయింది. రెండేళ్లలో వరుసగా మూడుసార్లు కరోనా రక్కసి విజృంభించడంతో దేశీయ, అంతర్జాతీయ రుణాలు పెరిగిపోయాయి. ప్రజారోగ్య సంరక్షణ, పేదల ఆర్థిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు ప్రకటించడంతో వ్యయం పెరిగిపోయింది. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు 47.86 లక్షల కోట్లు కాగా, 2022 నాటికి అవి దాదాపు 70 లక్షల కోట్లకుపైగా చేరాయి. కొన్ని రాష్ట్రాలకు అప్పులు పుట్టని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డివిరుస్తూనే ఉన్నారు. సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఆర్థిక పరిస్థితి అంతగా పట్టించుకున్నట్లు కన్పించడంలేదు. అయితేమనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది మంది నిరుపేద, బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులోమరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులెవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరుకూడా. కానీ పేరుపై జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి దోచుకుంటున్న వందలాది కోట్లమాటేమిటి? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడంఎంతవరకు న్యాయమో పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధిశాఖ ఇప్పటికే దేశవ్యాప్తంగా కొన్ని లక్షలకోట్ల రూపాయలు వెచ్చించింది. ఏపద్దు కింద ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకుని వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వివరిస్తున్నారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 25 శాతానికి మించదని ఆ విభాగం స్పష్టం చేస్తున్నది. కానీ దేశవ్యాప్తంగా ఉన్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి సంఖ్య 70శాతానికిపైగా ఉంది. అన్ని ప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ఇందులో ఏదిసత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు దళారుల పాలైపోతున్నాయి. ఒక్క బియ్యం పథకమే కాదు. ఏ పథకాన్ని తీసుకున్నా దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. దళారుల ఆటకట్టించలేని దౌర్భాగ్య పరిస్థితి. అప్పుడప్పుడు దాడులుచేసి చర్యలుచేపడుతున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాదిరూపాయల ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? వారిని ప్రోత్సహించే రాజకీయ నేతలను నిందించాలి. అప్పులు తేవడంలో ఉన్న శ్రద్ధ అవి ప్రజావసరాలకు వెచ్చించడంలో చూపాలి. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరూ నడుంకడితే తప్ప ఈ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేవు. మాటల్లోని సంక్షేమం, చేతల్లోకి తీసుకురావాలి. ప్రజాపాలకులు అనుకునేవారు ప్రతిపైసా ప్రజలసొమ్ముకు కాపలాదారులు అనే విషయాన్ని విస్మరించరాదు.

ఒకప్పుడు మానవుడు జీవితంలో నటన వృత్తిగా తీసుకునేవాడు. ఇప్పుడు నటనే జీవితంగా జీవిస్తున్నాడు.



అక్కినేని నాగేశ్వరరావు

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### బిజెపితో పొత్తు అనర్థదాయకం!

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీకలిసి పోటీచేయాలన్న ఆకాంక్షను జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తపరిచారు. అయితే రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించడంలో జాతీయస్థాయిలో బిజెపి అనుసరిస్తున్న విధానాలు ఏకపక్షంగా, ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రంవిషయంలో మొదటినుంచి బిజెపి వ్యవహారశైలి న్యాయబద్ధంగా లేదు. అవకాశవాద, లాలూచీ రాజకీయాలతో ప్రజల్లో విశ్వాసం పోగొట్టుకున్నారు. రాష్ట్రాల్లో వాళ్ల చెప్పినట్లు ఆడే కీలుబొమ్మప్రభుత్వాలు ఉండాలన్న దుర్బుద్ధి ప్రస్ఫుటం! గతంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకహోదా విషయంలో పాచిపోయిన లడ్డు ఇచ్చారన్న వ్యాఖ్యను ప్రజలు మరిచిపోలేదు. వైకాపా ఓ కలుపు మొక్క అయితే దానిని అన్ని విధాలా కాపాడుతున్నది బిజెపి. ఈ వాస్తవం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలుసు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమన్యాయం ఎక్కడ?

**పలువురు** రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా కోర్టుధిక్కారానికి పాల్పడుతున్నారు. ఇలా అమలు చేయని సందర్భాల్లో బాధితులుమరల కోర్టుని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విధంగాదాఖలైన పిటిషన్‌లు ఇప్పటికే నాలుగువేలు దాటిపోయాయి. కేసుల పరిష్కారం కాదు కదా అసలున్యాయస్థానం ఆదేశించినా కోర్టు వాయిదాలకు సంబంధిత అధికారులు హాజరు కావడం లేదు. ఈ విధంగా కోర్టులను లెక్కచేయనప్పుడు ఆ న్యాయస్థానాల అవసరం ఉందా? ఇదే సామాన్యులు ధిక్కరిస్తే పర్యవసానం ఈ విధంగానే ఉంటుందా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంతరించి అరాచక పాలన సాగుతోందని చెప్పడానికి కోర్టు ధిక్కారాలే సజీవ సాక్ష్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### తునిలో విధ్వంసం సూత్రధారులెవరు?

**కాపు** ఉద్యమానికి కాకినాడ నగర శాసనసభ్యులు ఎంతగానో సహకరించారని ముద్రగడ పద్మనాభం ఇప్పుడు నర్మగర్భంగా చెప్పారు. మరి ఆనాడు తుని పట్టణంలో జరిగిన విధ్వంసం, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ రైలు దహనం సూత్రధారులు, పాత్రధారులు సహకరించినవారి వివరాలు కూడా పద్మనాభం బయటపెట్టాలి. అలాగే పద్మనాభం గారిని వెనుకనుంచిప్రోత్సహించినవారు వెన్నుదన్నుగా ఎవరెవరు నిలిచారో చెబితే జనసేన కార్యకర్తలు వారిపై ఎటువంటి విమర్శలు చేయకుండా జాగ్రత్తపడతారు. పద్మనాభం ఆపై ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### దీనావస్థలో యూనివర్సిటీలు

**ఒకప్పుడు** యూనివర్సిటీలు విద్యార్థులు, ప్రొఫెసర్స్‌లతో నిండిపోయి కళకళ లాడుతుండేవి. పరిశోధనలు చేసి గొప్ప గొప్ప మేధావులు పుట్టుకొచ్చేవారు. యూనివర్సిటీలు విద్యాబండాగారాలుగా వెలసిల్లేవి. పరిశీలనాత్మకమైన లోతైన పరిశోధనలు జరిగేవి. ఒకప్పుడు యూనివర్సిటీల్లో సీటురావడమే గొప్ప అదృష్టంగా భావించేవారు. కానీ ఇప్పుడాపరిస్థితి కనపడడంలేదు. విద్యార్థులు లేక యూనివర్సిటీలు వెలవెలబోతున్నాయి. ప్రొఫెసర్స్ లేక చాలా డిపార్ట్‌మెంట్స్ మూతపబడి పరిశోధనలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం యూనివర్సిటీలకు ఖాళీ అయినవీసి, రెక్టార్‌పోస్టులను భర్తీ చేస్తోంది తప్ప ఖాళీ అయిన ప్రొఫెసర్స్ పోస్టులను భర్తీచేయడంలేదు. మునుపటిలా యూనివర్సిటీలు కళకళలాడాలంటే ప్రభుత్వంవెంటనే ఖాళీ పడి ఉన్న ప్రొఫెసర్స్ పోస్టులను వెంటనే భర్తీచేయాలి. డిగ్రీఅయిన విద్యార్థులకు యూనివర్సిటీలో చదివేలా చేసి ఉపాధి కల్పించాలి.

-దస్తగిరి, సోగనూర్, కర్నూల్

### తప్పుతున్న అంచనాలు

ప్రపంచంలో ఏ దేశానికి లేని విధంగా మన దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం రుతుపవనాలు. కానీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతపెరిగినా వర్షం పడడంపై పూర్తిస్థాయి అంచనాలు వెలువరించడంలో మన శాస్త్రజ్ఞులు విఫలమవుతున్నారు. మనదేశంలో దశాబ్దకాలం క్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ ప్రగతి అంతంత మాత్రంగా ఉంది. ఈ మిషన్ ద్వారా పరిశోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ చేపట్టాల్సిన అవసరంఉంది. భారతదేశం కూడా వాతావరణానికి ప్రత్యేకంగా ఇన్‌శాట్3-డి ఉపగ్రహాన్ని అందించే పరిజ్ఞానంలో సమన్వయం కొరవడటం వల్ల పూర్తిస్థాయిలో ఖచ్చితమైన ఫలితాలు రావడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ యేడాది వాతావరణంలో మార్పులు ఊహించని స్థాయిలో ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రిటైర్మెంట్ వయసు 58 మంచిది

**ఇటీవలకాలంలో** కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఉద్యోగస్తుల రిటైర్మెంట్ వయస్సు ఏకంగా 61 సంవత్సరాలు పెంచడం మంచిదేనా? లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా బాధపడుతుంటే రిటైర్మెంట్ వయస్సు పెంచడం మంచిది కాదు. ఉన్నవాడికే పెడతాం లేనివాడికి ఏమీ వద్దు అంటే ఎలా? ఇకనైనా ఉద్యోగస్తులకు 58సంవత్సరాలు రిటైర్మెంట్ వయస్సు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం!

**కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకు తగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది.**

దామెర్ల సాయిబాబ

నిజం గెలిచే మాట వాస్తవమే కావొచ్చు. గెలిచేదంతా నిజమే అనుకోవడం పొరపాటే. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజం అని నమ్మినా, నమ్మించినా కాలం గడిచే కొద్దీ వాస్తవాలు బయటపడక తప్పదు. అందుకే గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారుకాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతలకు మనసులో ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే జంకు, భయం ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ప్రధాన అర్హతల్లో ఒకటి డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అని కాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ వాలిపోతున్నారు. వ్యాపారాలే కాదు ఏకంగా రాజకీయాన్ని కూడా వ్యాపారంగా మార్చుకున్న పెద్దలు లేకపోలేదు. ఎన్నికల్లో డబ్బు వెదజల్లి గెలవడం ఆ తర్వాత అంతకు నాల్గింతలు సంపాదించుకునేందుకు ఆరాటపడుతున్నారు. కానీ ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమేకాదు ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రశ్నార్థకం చేస్తున్నది. పూర్వం రాజులు కూడా వ్యాపారాలు చేసిన దాఖలాలు లేవు. ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని ఖచ్చితంగా పాలకులు వ్యాపారాల్లోకి అడుగిడరాదని చాణక్యుడుఆనాడే చంద్రగుప్తుని ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీత దాటితే ధరలు పెంచో, కల్తీకిపాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలోపెట్టే సర్వాధికారాలున్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతేమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆ స్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్య్రం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు కన్పించదు. వారేకాదు వారి ఆ స్థానంలోని మంత్రులు కానీ సైన్యాధ్యక్షులు కానీ మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారు కాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్య్రం వచ్చిన మొదట్లో రాజకీయ విలువలు పాటించేవారు. పదవి వస్తే ఒక బాధ్యతగా భావించేవారు. ప్రజల సొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని కూడా విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడు సార్లు కీలకమైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రి పదవులు నిర్వహించినా కేంద్ర స్థాయిలో పదవులు నిర్వహించినా చివరకు తమకంటూ ఏమీ మిగిలించుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు.

అలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా లాంటి మహానుభావులు ఎందరో. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి టంగుటూరి ప్రకాశంపంతులు, దామోదరం సంజీవయ్య లాంటివారు ముందువరుసలో ఉంటారు. ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఎలాంటి ఆరోపణలకు, అవకతవకలకు అవకాశం లేకుండా అవినీతిజిడ్డు అంటకుండా నిరాడంబరంగా జీవనం సాగించిన రాజకీయనేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా నియమించాలని హస్తినలో ఆనాటి కాంగ్రెస్ అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకున్న తర్వాత కొందరు పార్టీ సీనియర్ నేతలు సంజీవయ్య ఇంటికి వెళ్లి పూరింట్లో ఉన్న ఆయనతల్లికి ఆమె కుమారుడు ముఖ్యమంత్రి అయ్యారనే సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా అని అడిగింది' ఆ మాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారు. మనతెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా వావిలాల గోపాలకృష్ణయ్య, జువ్వాడి

## ఒక్క మాట

చొక్కారావు లాంటి వారెందరినో ఉదహరించవచ్చు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారాలను నియంత్రించి, అక్రమాలను నిరోధించి ప్రజలను దోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందో రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమ నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కారాదని ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలను నేటికీ కొనసాగుతున్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనలోని లొసుగులను ఆధారంగా చేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏమైన ఉందంటే ముందుగా అక్కడ వాలిపోయేది రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న అధికారులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా బినామీ పేర్లతోనో, సన్నిహితుల పేర్లతోనో వ్యాపారాలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అదీ ఇది అనికాదు. లాభాలు అధికంగా ఉన్న వాటిని దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులను పరిశీలించండి, గ్యాస్ డీలర్‌షిప్ తీసుకోండి, కాంట్రాక్టులు చూడండి, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు, చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడా భాగస్వాములు అయిపోతున్నారు. ఇక కాంట్రాక్టు విషయం పరిశీలిస్తే కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఎవరెవరివో మామూలు ప్రజలకు కూడా తెలుసు. లాభసాటిగా ఉన్న ఏ బడావ్యాపారాన్ని అయినా తీసుకుంటే అందులో పరోక్షంగా పెద్దలపాత్ర కన్పించకపోదు. వాటిలోఎలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. దేశవ్యాప్తంగా ఎవరెవరు ఏయే కాంట్రాక్టులు చేస్తున్నారో, ఎవరికి మద్యం వ్యాపారాలు ఉన్నాయి? విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుకుంటున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యం.. ఈధోరణి ఇలా పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ఉంటే పోటీలో నిలబడగలుగుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? వారి అండదండలు లేకుండా కొన్ని వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. అధికారంలో ఉన్నవారికి దక్షిణ, తాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పోనీ అధికారంలో ఉన్నవారి అభీష్టం మేరకు అన్ని సక్రమంగా సమకూర్చి ప్రసన్నులను చేసుకుంటే ఎన్నికల్లో ఆపార్టీ పరాజయం అయితే మరో పార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సివస్తున్నది. వ్యాపారాలకు స్వస్తిచెప్పి ఇతర ప్రాంతాలకు తరలిపోవాల్సివస్తున్నది. దేశవ్యాప్తంగా ఈపరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి ఆ దేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలనుకునేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19 మధ్యకాలంలో ఏకంగా దాదాపు ఆరులక్షల అరవైవేల మంది భారతీయులు మనదేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్రహోంశాఖ సహాయ మంత్రి ప్రకటించారు. అమెరికాలో డొనాల్డ్‌ట్రంప్ కాలంలో ఆయన వ్యవహారశైలితో కొంతవరకుతగ్గినా ఇప్పుడు బైడెన్ వచ్చిన తర్వాత పుంజుకుంటున్నది. ఇక నిజాయితీపరులైన అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. ఇక రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొని ఈ అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగే కొద్దీ పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుంది. నోటుకు ఓటు దుస్సంప్రదాయం రూపుమాపితే తప్ప ఈపరిస్థితుల్లో మార్పువచ్చే అవకాశాలు కన్పించడం లేదు. అందుకు ప్రజా చైతన్యమే ఏకైక పరిష్కారం. ●

# చైనాతో అమెరికా సయోధ్య సాధ్యమేనా?

కనుమ ఎల్లారెడ్డి

పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే దేశాలు చైనా, అమెరికా. రెండు దేశాలు దీటైనవే. ఈ దేశాల మధ్య సయోధ్య ఏమాత్రం లేదు. అమెరికాను నిలువరించాలనే చైనా వ్యూహం. చైనా ఎన్ని ప్రయత్నాలు చేసినా అగ్రరాజ్యంతో సయోధ్య సాధ్యం కాదు. అందు నిమిత్తమే అమెరికాయే చైనాతో సంబంధాల కొరకు ముందడుగు వేసింది. చైనాతో సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి నడుం కట్టింది. సమకాలీన పరిస్థితులలో, మారుతున్న పరిణామాల దృష్ట్యా అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనా పర్యటన చేశారు. బీజింగ్‌లో చైనా విదే శాంగ మంత్రి క్విన్‌గాంగ్‌తో భేటీఅయ్యారు. ఐదు సంవత్సరాల తరువాత చైనాలో అమెరికా విదేశాంగ మంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి. రెండుదేశాల మధ్య ఉద్రిక్తతలు పొడచూపుతున్న తరుణంలో ఆయన పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే విశ్వంలో ఎన్నడూ లేని ఉద్రిక్తతలు రెండు దేశాల మధ్య చోటు చేసుకున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో అవి బయటపడ్డాయి. రష్యాకు చైనా అండగా ఉంటే ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేసింది. ఉక్రెయిన్ ఇంత మాత్రం పోరాడుతుందంటే అది అమెరికా ఇచ్చిన ఆయుధాలతోనే. చైనా మాత్రం రష్యాకు గట్టి తోడ్పాటు అందించింది. బ్లింకెన్ పర్యటనలో ఏ అంశం చర్చకు వచ్చింది తెలియరాలేదు. కీలక అంశాలు ఏవీ చర్చించలేదు. అంత నవ్వుతూ కరచాలనంతోనే సాగింది. ఇదిలా ఉండగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ త్వరలో జిన్‌పింగ్‌ను కలుస్తానని, తమ మధ్యనున్న ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి సామరస్యం చోటు చేసుకోవడానికి చైనా అధ్యక్షుడిని కలుస్తానని చెప్పడంగమనార్హం. ఈ విషయంలో జిన్‌పింగ్ పెదవి విప్పకపోవడం ఆశ్చర్యం. ఎందుకంటే అమెరికా ఒక బెలూన్‌ను ప్రదర్శించింది. బెలూన్ గురించి చైనాకు అంతగా తెలియదని, దాని వలన ఎటువంటి ఉద్రిక్తతలు కాని యుద్ధ పరిణామాలుకాని జరగవని బైడెన్‌చెప్పారు. ఈ బెలూన్ విషయంపై పూర్తి అవగాహన జిన్‌పింగ్‌కు కల్పిస్తానని బైడెన్ చెప్పారు. ఇటీవల కాలంలోనే కాక సాధారణంగా కూడా చైనా, అమెరికాల మధ్య అనేక అంశాలలో వైరం పెరిగింది. రెండు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్య దేశాలు. సమావేశంలో ఒకరి ముఖాలు ఒకరు చూసుకోవాల్సిందే. ఇక్కడ ప్రతిపాదన బైడెన్ తెచ్చాడుకనుక ఇద్దరూ కలుసుకొని శాంతి వాతా వరణంలోచర్చలు ఫలించాలని కోరుకుందాం. ఈ రెండు దేశాలు ఒకవేళ ఏకమైతే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మరోమలుపు తిరుగుతుంది. అప్పుడు రష్యా, ఉత్తరకొరియాతో సఖ్యతతో మసలుకోవచ్చు. అంతర్జాతీయంగా ఎప్పుడు, ఏ పరిస్థితులు పొడచూపుతా యో చెప్పడంకష్టం. చైనా అమెరికా కలిస్తే అది ఓచరిత్ర అవుతుంది. అయితే రెండుదేశాలు ఒక నిబద్ధతతో ఉండాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని ఈ రెండు దేశాలు ఒక శాంతి సమావేశం ఏర్పాటుచేస్తే, ఆ శాంతి సమావేశంలోని నిబంధనలు రష్యా, ఉక్రెయిన్ ఒప్పుకోవాలి. అమెరికా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లో రష్యా ఒప్పుకోదు. ఏమైనా నచ్చచెపితే చైనా చెప్పాలి. లేదా భారత్ చెప్పాలి. అప్పుడే యుద్ధం ఒక ముగింపు దశకు వస్తుంది. ●

# ఫీజుల దోపిడీని నియంత్రించలేరా?

జివ్వాజి దిలీప్ సాహూ

మనదేశంలో మొదటి నుండి విద్యకు అధిక ప్రాధాన్యం ఉండేది. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ప్రపంచ అవసరాలకు అనుగుణంగా, ప్రపంచంలో విద్య తన రూపాన్ని మార్చుకుంటూ కొత్తపుంతలు తొక్కతూ వచ్చింది. రోజురోజుకూ కంప్యూటర్ మీద ఆధారపడి బతకడం పెరిగిపోయి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల అవసరం పెరిగిపోయింది. దానికి అనుగుణంగానే ఇంజినీరింగ్ విద్య ప్రాముఖ్యం పెరిగిపోయి అందులోనూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కి మరింత ప్రాముఖ్యత పెరిగింది. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఆనాడు దేశంలో, రాష్ట్రంలో ఒకటి రెండు మాత్రమే ఇంజినీరింగ్ కళాశాలలు ఉండేవి. సామాన్యులు బీద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను అందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేశారు. అయితే ఒక దశలో ప్రపంచ అవసరాలకు అనుగుణంగా కావలసిన సంఖ్యలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు ఇంజినీర్లను అందించలేకపోయాయి. ఆ సమయంలో సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో నాటి ప్రభుత్వం కొంత మంది పేరు మోసిన వ్యక్తులు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసేలా ఆలోచనను చేసింది. అదే అదునుగా ఆ ఆలోచనతోనే ఉన్న కొంత మంది పెద్ద మనుషులు ప్రైవేట్ కళాశాలలను నడిపిస్తాం అని ప్రభుత్వాన్ని సంప్రదించారు. ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు వెంటనే అనుమతులు మంజూరు చేసింది. అలా ఇంజినీరింగ్ కళాశాలలు ఒక్కొక్క వృత్తాంతంతో ఏర్పటినప్పటికీ చివరికి ఇంజినీరింగ్ విద్యను అయితే అందిస్తాయి అనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అయితే ఇప్పటికీ ఇంజినీరింగ్ విద్య కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైంది. ఆ తర్వాత ఏర్పడిన ప్రభుత్వాలు చిట్టచివరి వ్యక్తి వరకు విద్య, వైద్యం, గృహం, చదువుకోవాలనుకున్న ప్రతి విద్యార్థికి ఇంజినీరింగ్ విద్యను అందించాలనే లక్ష్యంతో వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం కారణంగా లక్షలాది మంది బిసి, మైనారిటీ విద్యార్థులు, ఈబిసి విద్యార్థులు కూడా ఇంజినీరింగ్ విద్యను చదువుకోగలిగారు. ప్రపంచ అభివృద్ధిలో తమ పాత్రను పోషించే విధంగా ఈ పథకంతోసాధ్యపడింది. పాఠశాలకు వెళ్లి, నల్లపలకలను సైతం తాకలేమనుకున్న లక్షలాది మంది తమ చేతులతో కంప్యూటర్ స్క్రీన్‌లను తాకగలిగారు. ఊరి పొలిమేరలు సైతం దాటని చాలా మంది కుటుంబాల నుండి కూడా విద్యార్థులు హైటెక్‌సిటీ, సైబర్‌టవర్స్, అమెరికా, లండన్ వరకు వెళ్లగలిగారు. ఈ విషయాన్ని ఆసరాగా తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో యాజమాన్యాల ధనార్జన ఆశల కారణంగా వందల కొద్ది ఇంజినీరింగ్ కళాశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి విద్యావ్యాపారానికి, ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగా మార్చాయి. అయినా కూడా నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందక విద్యార్థులు సతమతమవుతున్నా, విద్యా వ్యాపారం



కారణంగా ఇంజినీరింగ్ విద్యను భ్రష్టుపట్టించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల పేరుతో ఫేక్ ఆఫర్ లెటర్లను చూపిస్తూ రోజురోజుకు ఇంజినీరింగ్ విద్యపై మోజును పెంచేశారు. మొదట ప్రభుత్వం ఇచ్చే 35వేల రూపాయలకే ఇంజినీరింగ్ విద్యను బోధిస్తాం అని హామీలు ఇచ్చి, రానురాను తమకు 35వేలు సరిపోవట్లేదు అని ప్రభుత్వాలను శాసించేస్థాయికి యాజమాన్యాలు ఎదిగాయి. అంతేకాకుండా దాదాపు 40 కళాశాలలు అటానమస్ కళాశాలలుగా ఏర్పడ్డాయి. అంతేకాకుండా యాజమాన్యాలు గ్రూపులుగా విడిపోయి ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క రాజకీయపార్టీతో బంధుత్వాలు ఏర్పాటు చేసుకొని ఇంజినీరింగ్ కళాశాల దోపిడీని బి కేటగిరి సీట్ల దందాను అధికారికంగా చేయడం మొదలుపెట్టడం పట్ల రాష్ట్ర ప్రజానీకం విద్యార్థిలోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఒక్కో కళాశాలలో దాదాపు వెయ్యిసీట్లుంటే 300సీట్లు బి కేటగిరి పరిధిలోకి వస్తాయి. ఒక్కొక్క సీటును 10 లక్షల నుండి 20 లక్షల వరకు అమ్మితే ఒక్కో కళాశాలలో 30కోట్ల నుండి 60కోట్ల వరకు అక్రమంగా సంపాదిస్తున్నారు. కనీసం బి కేటగిరి నోటిఫికేషన్ వచ్చేవరకు కూడా ఈవ్యాపారాన్ని ఆపరు. చివరకి ప్రభుత్వాలను శాసించి, తమ కళాశాలలను ఫీజులను 35వేల నుంచి రెండు లక్షల 90వేల వరకు పెంచుకొనే స్థాయికి ఎదిగాయి. దీనికి ప్రతిఫలంగా ప్రభుత్వాలు కూడా ఒక దశలో యాజమాన్యాలతో తమ గొంతెమ్మ కోరికలను తీర్చుకునేవారు. ఇలాయాజమాన్యాలు, ప్రభుత్వాలు కలిసి ఇంజినీరింగ్ విద్యను అంగట్లో సరుకుగామార్చాయి. అయితే ఇక్కడ ప్రభుత్వం మీద కూడా అధిక ఆర్థికభారం పడడం లేదు. అదనంగా మళ్లీ విద్యార్థులపైనే అధిక ఫీజు భారంపడింది. ఈ రకంగా నాడు ఎన్నో ఉన్నత ఆశలతో ఏర్పాటు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. అదే విధంగా నాడు ఎన్నో ఉన్నత ఆశయాలతో ఏర్పాటు చేసిన ఇంజినీరింగ్ కళాశాలలను మనీ కలెక్షన్ కేంద్రాలుగా తయారు చేశారు. యాజమాన్యాల ధనార్జన కారణంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షల మంది విద్యార్థుల జీవితాల్లో ఇంజినీరింగ్ విద్యకలగానేమిగిలింది. ఈ దోపిడీ చాలదన్నట్లు కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల్లో మేము నాణ్యమైన విద్యను అందిస్తున్నామని భ్రమలను కల్పించి విద్యావ్యాపారాన్ని అధికారికం చేశాయి. ఒక్కొక్క ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కో సిఎస్‌ఈ సీటు 10 లక్షలకు అమ్ముకోవడం ప్రారంభించారు. అటువంటి సీట్లు ఇంజినీరింగ్ కళాశాలలో 110 నుంచి 200 వరకు ఉన్నాయి. అటానమస్ పేరుతో అడ్మిషన్లు చేసుకొని తదనంతరం అటెండెన్స్ పేరుమీద, ఇంటర్నల్ మార్కుల పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర లక్షల రూపాయలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే ఒక్కపక్క కళాశాలకు వెళ్లినా, వెళ్లకపోయినా అటెండెన్స్ వస్తుంది. మార్కులు వస్తాయనే ఆశతో కొంత మంది విద్యార్థుల కారణంగా ఇంజినీరింగ్ విద్యను అందలమెక్కించారు. ఇవి చాలవన్నట్లు ఇప్పుడు విద్యావ్యాపారానికి ఇంజినీరింగ్ యాజమాన్యాలు మరొక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. అవే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు అనుమతులు లేకుండానే వేలకొద్ది అడ్మిషన్లు చేయడం, తర్వాత ప్రభుత్వాన్ని మేనేజ్ చేయడం, ఆ తర్వాత కోర్టులను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకోవడం రోటీన్‌గా మారిపోయింది. ప్రభుత్వం ఇకనైనా ఇంజినీరింగ్ కళాశాలల అనుమతులు మంజూరు చేసేటప్పుడు యూజీసీ నేరుగా అనుమతులు ఇవ్వకుండా స్థానికంగా అఫ్లియేషన్ ఇస్తున్నటువంటి విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించి, తమ దగ్గర ఉన్నటువంటి ప్రొఫెసర్ల ర్యాటిఫికేషన్ రిపోర్టులను, ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ రిపోర్టును చూసి సంబంధిత విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించిన తర్వాతనే అనుమతులు మంజూరు చేయాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిఎంని కలిసిన యూపీఎస్‌సి ర్యాంకర్లు

**అమరావతి, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి చెందిన 17 మంది యూపీఎస్‌సి (సీఎస్ఈ) 2022 ర్యాంకర్లు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని సిఎం కార్యంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యుపీఎస్‌సీ ర్యాంకర్లను సిఎంఅభినందించారు.ర్యాంకర్ల కుటుంబ నేపథ్యం, విద్యార్హతలు, సివిల్స్ ప్రిపరేషన్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో ముందుండాలని మంచి పరిపాలనలో భాగస్వాములై ప్రజా సేవలో తనదైన ముద్ర వేయాలని ర్యాంకర్లకు సిఎం సూచించారు.



# గుంటూరు వార్త






## మంత్రి రజనీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యడ్లపాడు మండల ప్రజానీకం



**యడ్లపాడు, జూన్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖా మాత్యులు మరియు చిలకలూరిపేట నియోజక వర్గ శాసన సభ్యులు విడదల రజనికి జన్మదిన శుభాకాంక్షలను యడ్లపాడు మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తెలుపు తున్నారు. స్థానిక శాసన సభ్యురాలిగా 2019లో జరిగిన ఎన్నికల్లో యోధాని యోధులతో పోటీపడి తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొనే విధంగా గెలుపొంది అనాటి నుండి అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర స్థాయిలో తనకంటూ గుర్తింపును తెచ్చుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖా మాత్యులుగా బాధ్యతలు చేపట్టి వైద్య రంగాన్ని దేశంలోనే ప్రధమ స్థానంలో ఉండేవిధంగా అహర్నిశలు కష్టపడుతూ పేదవాడికి నాణ్యమైన వైద్య అందాలన్న తపనతో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్న విడదల రజనికి జన్మదినం జరుపుకోవటం ఇటు నియోజక వర్గ ప్రజలేకాకుండా రాష్ట్రప్రజలు కూడా అభినందనలు తెలుపుతున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిత్యం వారి సేవలోనే నిమగ్నమై వారికి కావల్సిన అవసరాలను తీరుస్తూ నిత్యం వారి మన్నలను పొందుతున్నారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వద్ద తనకంటూ స్థానాన్ని పదిలం చేసుకోని ముందుకు దూసుకెళుతున్నారు. నిత్యం ప్రజలలోనే తిరుగుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి తనకంటూ నియోజకవర్గంలో మంత్రి రజనీ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు .

### గ్రామ,వార్డు సచివాలయాల్లో నెలరోజులపాటు

# 'జగనన్న సురక్ష'



**గుంటూరు, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజులపాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. . ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, రాష్ట్ర గ్రంథాలయపరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్ సహాయకార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ ఝాన్సీ, అసిస్టెంట్ కలెక్టర్‌శివనారాయణశర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ వీక్షించారు. డిఆర్డీఏ, డ్వామా పీడీ హరిహరనాథ్, యగంధర్‌కుమార్, సిపిఒ శ్రీషశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, జలవనరుల శాఖ ఎస్ఇ ఉమామహేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ మనోరంజని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## 'హోంమంత్రి దృష్టికి ఉద్యోగుల సమస్యలు'

**గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త :** ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో గురువారం రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత దృష్టికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి చర్చించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధార్ధ,సత్యంరాజు కోటా రవి,సురేంధ్ర, సుధాకర్, మల్లికార్జున,ప్రసంగి,ఇన్‌ఫామ్ వ్యవస్థాపకులు గడ్డం బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.











## గుంటూరులో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని సిఎంకు వినతి

**గుంటూరు, జూన్23, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు కార్పొరేషన్ అతిథిగృహం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని 8ఏళ్ల క్రితం ఏర్పాటు చేయటం జరిగిందని, అయితే ఆ విగ్రహాన్ని మునిసిపల్ కార్పొరేషన్ అతిథి గృహానికి ఎదురుగా ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో ఎత్తైన పీఠం నిర్ మించి జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయటం జరిగిందని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు.. నాలుగు రోడ్ల కూడలిలో వీరి విగ్రహాలను ఏర్పాటుచేసి ఆప్రాంతాన్ని పూలే సెంటర్‌గా నామకరణం చేయాలని కోరారు. ఈమేరకు గుంటూరు కార్పొరేషన్‌లో తీర్మానం చేయాలని కరారు. ఇటీవల జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా వైనేను ఎన్నుకోవటం జరిగిందని అన్నారు. ఆయన సారధ్యంలో ప్రజాప్రతినిధులను అధికారులను కలిసి వినతి పత్రాలుఅందజేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే పూలే విగ్రహం, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బిసి సంఘాలు కోరుతున్నాయన్నారు.



## మేనిఫెస్టోలో మహిళలకు,యువతకు పెద్దపీట

### : తెదేపా నేత డాక్టర్ శేషయ్య

**గుంటూరు క్రైమ్, జూన్ 23, ప్రభాతవార్త :**

డాక్టర్ నిమ్మల శేషయ్య,తెలుగుదేశం పార్టీ బిసి సీనియర్ నాయకులు మరియు ఆంధ్రరాష్ట్ర బిసిఐ సంక్షేమం సంఘం గౌరవాధ్యక్షులు.గురువారం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేష్ ని కలసి బిసిల కోసం ఏర్పాటుచేసిన మ్యానిఫెస్టో పై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి బీసీల అభ్యున్నతికి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు.అనంతరం డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు (మేనిఫెస్టో) బీసీలు,నిరుద్యోగులు,మహిళలు,రైతులు,యువత భవిష్యత్తుకు



గ్యారంటీని ప్రకటించారు.వాటిలో భాగంగా మహాశక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18ఏళ్ళు నిండిన మహిళలకు "స్త్రీనిధి" కింద నెలకు రూ.1500లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తామని చంద్రబాబు ప్రకటించారు.అలాగే "తల్లికి వందనం" పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15వేలు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.ఇక "దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామన్నారు."ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టిక్కెట్టులేని ప్రయాణ సౌకర్యం.ప్రత్యేకంగా బీసీల రక్షణ కోసం చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని చంద్రబాబు ప్రకటించడం హర్షదాయకమన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన బీసీలను తాము ఆదుకుంటామని హామీ ఇచ్చారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇంటింటికి మంచి నీరు పథకం క్రింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూనే తెలుగుదేశం అధికారంలోనికి వసే ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు రూ.3000లు ఇస్తామని హామీ ఇచ్చారు.పూర్ టు రీచ్..పేదలను సంపన్నులను చేయడానికి తెలుగుదేశం కృషిచేస్తుందని చంద్రబాబు ప్రకటించారు.5ఏళ్ళలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ హామీలను దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీలో నాయకుల దగ్గర నుండి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి గడపను తడుతూ,ప్రతి ఓటర్‌ను కలుస్తూ ఈ వైసీపీ అరాచకాలను వివరించి,చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు పూర్తిగా వివరించి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడానికి చంద్రబాబు ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు.

























## బుల్లెట్ బైకుల దొంగ అరెస్టు

### --రూ.7లక్షల విలువ చేసే నాలుగు వాహనాలు స్వాధీనం

**గుంటూరు క్రైమ్, జూన్ 23, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో గుట్టు చప్పుడు కాకుండా రూ.7లక్షల విలువచేసే నాలుగు బుల్లెట్ బైకులను దొంగిలించిన ఘరానా దొంగను నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు.శుక్రవారం స్థానిక నల్లపాడు పోలీస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సౌత్ డిఎస్పీ మహబూబ్ భాషా,సిఐ బత్తుల శ్రీనివాసరావు ముద్దాయి వివరాలను వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల మండలం,చిన్న బేతపూడి గ్రామానికి చెందిన దేవర అబ్బున్న చెడు వ్యసనాలకు బానిసై,మద్యం,సిగరెట్లు తాగడం,జల్సాలకు తిరగడం చేస్తూ,గత నేరచరిత్ర కలిగి ఉండి,గతంలో పలు బైకులు దొంగతనం నేరాలు చేసి ఉండి,కష్టపడకుండా ఎక్కువ సంపాదించాలని నేరాలకు పాల్పడినాడు.సదరు దొంగతనం చేసిన ముద్దాయి నల్లపాడు,నగరంపాలెం,పత్తిపాడు,చిలకలూరిపేట పోలీస్టేషన్ పరిధిలో పలుకేసుల్లో నేరం చేసినట్లుగా విచారణలో తేలింది.అయితే ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకున్న నల్లపాడు పోలీసులు గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ డిఎస్పీ మహాబూబ్ భాషా ఆధ్వర్యంలో నల్లపాడు పోలీస్టేషన్ సిఐ బత్తుల శ్రీనివాసరావు ముద్దాయిని శుక్రవారం అరెస్టు చేసి అతని వద్ద సుమారు రూ.7లక్షల విలువచేసే బుల్లెట్ బైకులను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.ముద్దాయిని పట్టుకునే సమయంలో ప్రతిభ కనబరిచిన నల్లపాడు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావును,ఎస్సై అశోక్,హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు,కానిస్టేబుల్స్ షేక్ జాన్ సైదా,పోతురాజు,వెంకటనారాయణ,గుంటూరు జిల్లా ఐటీ కోర్ టీమ్ బాలాజీ లను జిల్లా ఎస్పీ అభినందించారు.


















# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైటెక్ నర్సరీ పనులు ప్రారంభోత్సవం

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రిచ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో హైటెక్ నర్సరీ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ ఫామ్‌కు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టివోఎఫ్ఐ, సీఐఎఫ్ఓఆర్, ఐసీఆర్ఏఎఫ్ డిప్యూటీ చీఫ్ మనోజ్ దబాస్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో టీవోఎఫ్ఐ(ట్రీస్ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా) ప్రోగ్రామ్ ద్వారా అవగాహన ఒప్పందం కుదుర్చుకుని హైటెక్ నర్సరీను మొట్టమొదటగా ప్రారంభిస్తున్న ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీదేనని



పేర్కొన్నారు. టీవోఎఫ్ఐ ద్వారా హై-క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్స్‌ను తయారు చేయడానికి కావాలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ హైటెక్ నర్సరీ ద్వారా టీవోఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన మూడు(పల్నాడు, ప్రకాశం, అన్నమ్మ) జిల్లాలకు హై-క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్స్‌ను సప్లై చేస్తామన్నారు. టేకు, మామిడి, జామ, సపోట వంటి మొక్కలను ఈ ప్రోగ్రామ్ ద్వారా జెనటిక్ మెటీరియల్‌తో తయారుచేసి రైతులకు అందజేస్తామన్నారు.మరో ముఖ్య అతిథి ఏపి టివోఎఫ్ఐ స్టేట్ కోఆర్డినేటర్ డి.జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచినట్లయితే ప్రజల జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరుస్తుందన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అడవులను విపరీతంగా నరికివేయడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. తత్ఫలితంగా వచ్చే పరిణామాలను మనం తట్టుకోలేమన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి కూడా ఖాళీ ప్రదేశాలలో గ్రీనరీ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచి పర్యావరణ సమతుల్యానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జులైలో మళ్ళీ వస్తా మెటీరియల్ సక్రమంగా లేకపోతే చర్యలు తప్పవు

ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త :** జులైలో మళ్ళీ వస్తాను విద్యార్థులకు అందించాల్సిన మెటీరియల్ సక్రమంగా అందించకపోతే చర్యలు తప్పవని విద్యాశాఖ స్థానిక అధికారులపై ప్రిన్సిపల్ సెక్రటరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ నగర్‌లోని బాలికల గురుకుల పాఠశాల, బాలికల వసతి గృహాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ తనిఖీ చేశారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వం ఇచ్చిన డిక్షనరీలు, పుస్తకాలు చూపించాలంటూ విద్యార్థులను కోరారు. డిక్షనరీలు, పుస్తకాలు అందరికి లేకపోవడం వల్ల విద్యార్థులను ఆరాతీశారు. 32మంది విద్యార్థుల దగ్గర డిక్షనరీలు, పుస్తకాలు ఎందుకు లేవని స్థానికంగా ఉన్న విద్యాశాఖ



అధికారులను, ఉపాధ్యాయులను నిలదీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నడకతో నిజాలు మాట్లాడుతూ సక్రమంగా చదువుకోవాలని వారికి సూచించారు. ఈ క్రమంలో కొంత మంది విద్యార్థులు గత సంవత్సరం కూడా తమకు పుస్తకాలు సక్రమంగా ఇవ్వలేదంటూ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా పుస్తకాలు ఇస్తుంటే వాటిని ఇంటి దగ్గరే పెట్టకుండా స్కూళ్ళకు తీసుకువచ్చి చక్కగా చదువుకోవాలని, అందరికి పుస్తకాలు లేకపోవడం ఏమిటని ఉపాధ్యాయులను నిలదీశారు. జులైలో మరలా వస్తాం పిల్లల దగ్గర విద్యా మెటీరియల్ లేకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ప్రతి పిల్లవాడు ప్రభుత్వానికి ముఖ్యమేనని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. విద్యార్థులకు తాను అందుబాటులో ఉంటానని వాట్సప్ ద్వారా వారితో మాట్లాడతానని ఎవరు సక్రమంగా పని చేయడం లేదో తెలుసుకుంటానని ఆ విధంగా బాధ్యతా రహిత్యాంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు మెటీరియల్ అందుబాటులో లేకపోవడం అంటే అది ఎంఈవో, డిఈవోల బాధ్యతా రహిత్యమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం, వారి చదువు కోసం ఎంతో ఖర్చు చేస్తుంటే ఉపాధ్యాయులు చదువు చెప్పని పరిస్థుతులు తలెత్తితే చర్యలు తప్పవన్నారు. ఉన్నతాధికారిగా నేను ఇదే శాఖలో ఉండచ్చు, మరో శాఖకు వెళ్ళవచ్చు స్థానికంగా ఉండే ఉద్యోగులు, ఉపాధ్యాయులు నాకు ఎవరిపైనా కోపం లేదని, పిల్లల భవిష్యత్ కోసమే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ప్రవీణ్‌ప్రకాష్ స్థానిక అధికారులు, ఉపాధ్యాయులనుద్దేశించి అన్నారు. ఈ తనిఖీలో ఎంఈవో లక్ష్మీనారాయణ, తదితర ఉపాధ్యాయులు వెంట ఉన్నారు.

# రాక్షస పాలన కొనసాగిస్తూ ఈ సురక్ష ఎవరి కోసం

మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త :** రాష్ట్రంలో పేదలకు సంక్షేమం అంటూ మరోవైపు వారిని దోచేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కొత్తగా సురక్ష పథకం అంటూ ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. జనజాగృతి యాత్రలో భాగంగా శుక్రవారం తెనాలి మండలంలోని కొలకలూరు గ్రామంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్థానిక నాయకులతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రన్న పాలనలో మహిళా శక్తి ద్వారా వచ్చే ప్రయోజనాలను వివరించారు.



జగన్మోహనరెడ్డి పాలనలో యువత వ్యవస్థ పరిస్థితి మర్చిపోయే విధంగా వారిని మత్తుకు బానిసలు చేస్తూ గంజాయి, మద్యం అమ్మకాలను ఇష్టానుసారంగా అమలు చేస్తున్న విధానం వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు. సక్రమమైన మంచినీరు లభించకపోయినా ప్రజలకు మద్యం మాత్రం ప్రతి గ్రామంలోనూ ఏరులై పారుతుందని, మద్యం ద్వారా అక్రమ ఆదాయాన్ని పోగేసుకుంటున్నారని మరోవైపు ఇసుక మాఫియా, మట్టి మాఫియా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో భారీ ఎత్తున కొనసాగుతున్నాయని పట్టించుకునే వారే లేరని ఆరోపించారు. జగన్మోహనరెడ్డి మోసపూరిత విధానాలను ప్రజలు తెలుసుకున్నారని ఇక ఎన్ని మాయలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కూనరిల్లుతున్నాయని ఆరోపించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో ఎవరికీ రక్షణ లేని పరిస్థితి కొనసాగుతుందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వచ్చే ప్రయోజనాలను వివరిస్తూ, గతంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో కొలకలూరు గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూడాలని ఆ తరువాత వచ్చిన పాలకులు చేసిన అభివృద్ధి ఏమిటో ఆలోచించాలని ప్రజలు చైతన్య వంతంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# యలవర్తి నాయుడమ్మ విజ్ఞాన శైలి విశ్వవ్యాప్తం

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త :** సామాన్య రైతు కుటుంబంలో తెనాలికి సమీపంలోని యలవర్రు గ్రామంలో జన్మించి తాను ఎంచుకున్న లక్ష్యం వైపు అడుగులు వేస్తూ తోళ్ల పరిశ్రమలో చర్మకారులకు ఒక గుర్తింపును తీసుకువస్తూ యలవర్తి నాయుడమ్మ చేసిన కృషి నేడు విశ్వమంతా లెదర్ పరిశ్రమ అభివృద్ధి చెందిన తీరు ద్వారా ప్రత్యక్షమవుతుందని పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో నాయుడమ్మకు ఘన నివాళి అర్పించారు. దేశం మెచ్చిన అంతర్జాతీయ శాస్త్రవేత్త నాయుడమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక చెంచుపేటలోని నాయుడమ్మ విగ్రహానికి పూలదండలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుమార్ పంప్స్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు బీజెపి నాయకురాలు యడ్లపాటి స్వరూపరాణి అధ్యక్షత వహించగా విశ్రాంత శాస్త్రవేత్త వెలగా రమేష్ నాయుడమ్మ సేవలను ప్రశంసించారు. తోళ్ల పరిశ్రమలో సాంకేతిక విప్లవాన్ని తెచ్చిన మహానాయుడు యలవర్తి నాయుడమ్మ చేసిన సేవలను విశ్వవ్యాప్తం చేయడంలో తెనాలిలో విప్లవాత్మక మార్పు తెచ్చిన కృషి మరువలేనిదని ఎంతో మంది శాస్త్రవేత్తలను తెనాలికి పరిచయం చేసి వారు చేసిన సేవలను గాను నాయుడమ్మ అవార్డుతో వారిని సత్కరించిన తెనాలి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారని అన్నారు. యలవర్తి నాయుడమ్మ సేవా స్ఫూర్తిని నేటియువ శాస్త్రవేత్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యలవర్తి నాయుడమ్మ ట్రస్టు ద్వారా రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. యడ్లపాటి రఘునాధ్ మాట్లాడుతూ చర్మ సంబంధమైన వస్తువుల ఎగుమతి చేయడంలో ఇండియా తనదైన విధానంతో ముందుకు వెళుతుందంటే అందుకు వర్ధుకులకు అభివృద్ధికి సాంకేతికంగా యలవర్తి నాయుడమ్మ చేసిన కృషి కారణమన్నారు. ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యలవర్తి నాయుడమ్మ ప్రజల శాస్త్రవేత్తగా కూడా నిలిచిపోయారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి సుధాకర్, కరాటి పాండవెనాయుడు, యలవర్తి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# గడప గడప కార్యక్రమానికి విశేష స్పందన

**రేపల్లెరూరల్, జూన్ 23, ప్రభాతవార్త :** గడప గడపకు కార్యక్రమానికి గ్రామాలలో విశేష స్పందన లభిస్తుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పూడి గ్రామంలో 4,841 మందికి గడిచిన నాలుగు సంవత్సరాలలో రూ.14,35,19242 వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరటం జరిగిందన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇంకా సాంకేతిక లోపాల కారణంగా ఎవరికైనా లబ్ధి చేకూరకపోతే నేటి నుండి 30 రోజుల పాటు జరగనున్న జగనన్న సురక్షా పథకంలో సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులందరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షా పథకాన్ని ప్రారంభించటం జరిగిందని ఆయన తెలియచేశారు. జగనన్న సురక్షా పథకానికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరై ప్రజాసమస్యలను పరిష్కరిస్తారని 14 రకాల సర్టిఫికెట్లను మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, సర్పంచ్ గుజ్జర్లమూడి ఇమ్మానేయులు భాస్కర్, మండల సర్పంచ్‌ఫోరం అధ్యక్షులు అంజయ్య, మాజీ జెడ్పిటిసి యం.సుధాకర చంద్రహాసరావు, ఎంపిటిసి అల్లంశెట్టి సతీష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అమరనాధ్ హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ చేయాలి

**చెరుకుపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** విద్యార్థి అమరనాధ్ కేసును ఫాస్ట్‌కోర్టుద్వారా సత్వరమే విచారణ జరపాలని మండలంలోని ఎస్ఎఫ్ఐ, రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం అమరనాధ్ మృతికి సంతాపంగా చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ అమరనాధ్ హత్య నేపద్యంలో ఈ రెండు కుటుంబాల మద్య తగాదా అని బాపట్ల జిల్లా ఎస్పి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల దళితులు,



వెనుకబడినవర్గాలపై జరుగుతున్న దాడులలో భాగంగా దీన్ని విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్‌కోర్టుద్వారా విచారణ జరిపితే 45 రోజుల్లో నిందితులకు శిక్షపడి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అత్యంత దారుణంగా హత్యలు జరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటున్నదని బాధితుల తరపున పోరాటాలు చేస్తున్నవారిపై అక్రమ కేసులు పెడుతున్నదని మహిళలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి మనోజ్ మాట్లాడుతూ విద్యార్థి అమరనాధ్ హత్యలాంటి ఘటన రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులకు తక్షణమే శిక్ష పడే విధంగా ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకుడు కె శరత్, టిడిపి నాయకులు దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, మల్లాది రామకృష్ణ, ఉప్పాలవారిపాలెం గ్రామప్రజలు, కుటుంబ సభ్యులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# జన రంజకమైన సుపరిపాలన జగన్మోహనరెడ్డి పాలన

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త :** జనరంజకమైన సుపరిపాలన జగన్మోహనరెడ్డి అందిస్తున్నారని తండ్రిని మించిన తనయుడుగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకుంటున్నారని తెలుగు సాంస్కృతిక అకాడమీ రాష్ట్ర ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. ఎపి స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, తెలుగు సాంస్కృతిక అకాడమీ రాష్ట్ర ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్వతిలు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జి.శాంతమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీ పార్వతి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహనరెడ్డి తనదైన మార్పు పాలనతో తండ్రిని మించిన తనయుడిగా ప్రజల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని



అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అక్రమాలు, అన్యాయాలు, అవినీతికి అడ్డుకట్ట వేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను సుపరిపాలన దిశగా నడిపిస్తున్నారని అన్నారు. కొమ్మినేని శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక మంది ముఖ్యమంత్రులను దగ్గరగా, దూరంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా చూసి గమనించానని, వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రణాళికలు, సంకల్పం ప్రజల పట్ల ఆయనకున్న ఆశయాలు వారి అభివృద్ధి కోసం చేసే కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో నిచిలిపోతున్నాయన్నారు. డాక్టర్ కారు మంచి రవికుమార్ మాట్లాడుతూ పారదర్శక పాలన జగన్మోహనరెడ్డితోనే సాద్యమయ్యిందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎందుర్కొంటున్న సమస్యలపై ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్‌కు వనతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వాలని, భీమా సౌకర్యం కల్పించాలని, మీడియాపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రెస్ అకాడమీని ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఫెడరేషన్ తరపున అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అద్యక్షులు కనపర్తి రత్నాకర్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మంచికలపూడి రవికుమార్, డి.కోటేశ్వరరావు, అంబటి శ్యామ్, పుట్ల పున్నయ్య, వేమూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు యం.సుబ్బారావు, ఎం.సాంబశివరావు, జి.ప్రభాకరరావు, జహీర్, ప్రకాశరావు, శేఖర్, ప్రేమ్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ తొలగింపుకు పోలీసు చర్యలు

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త :** త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని రైల్వే స్టేషన్ ఏరియాలో షాపుల ముందు ఇష్టానుసారంగా నిలిపిన ద్విచక్ర వాహనాలు, ఇష్టానుసారంగా తోపుడుబండ్ల వ్యాపారాలు



కొనసాగడంపై శుక్రవారం త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. పూలకొట్లు, మరియు కొన్ని షాపులు రోడ్ల మీదకు వచ్చి బోర్డులను ఏర్పాటు చేయడం, రోడ్లను ఆక్రమించడం పట్ల వారికి సూచనలు చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా షాపుల యజమానులు తమ వ్యాపారాల కోసం రోడ్లపై ఆక్రమణలకు తెగబడితే సహించేది లేదన్నారు. మున్సిపల్ అధికారుల సహకారంతో ఆక్రమణలను పూర్తి స్థాయిలో కట్టడి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు చేపడతామని సిఐ రమేష్‌బాబు ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

# డంపింగ్‌యార్డుకు సక్రమంగా చెత్త తరలించాలి

- కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** డంపింగ్‌యార్డుకు చెత్త తరలించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ ఆదేశించారు. నిడుబ్రోలులోని డంపింగ్‌యార్డును శుక్రవారం ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీంచారు. పట్టణం నుంచి డంపింగ్ యార్డుకు తరలించే చెత్తను



యార్డులోపలకు వెళ్ళే విధంగా చూడాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం వందెకరాల చెరువును పరిశీలించారు. అక్కడ వున్న వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి, ఫిల్టర్ అయిన నీటిని అందజేసే విధంగా సంబంధిత అధికారులు చూడాలన్నారు. నీటిని వృధా చేయకుండా సక్రమంగా వాడుకోవాలని పుర ప్రజలకు సూచించారు. ఎక్కడైనా వాటర్ పైపులు లీకులు ఉన్నట్లయితే తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు శుద్ధి జలాన్ని మాత్రమే అందించాలన్నారు. కమిషనర్ వెంట పలువురు సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** పేకాట, కోతముక్కాట, క్రికెట్ బెట్టింగ్‌లు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా వదిలే ప్రశ్నేలేదని రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ హెచ్చరించారు. మండల పరిధిలోని రమణప్పపాలెంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థావరంపై శుక్రవారం దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు జూదరులను అదుపులోకి తీసుకొన్నారు. వారి నుంచి రూ.13వందల నగదు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్ రెహమాన్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# వాలంటీర్ అనుమానాస్పద మృతి

**కర్లపాలెం, జూన్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్ద గొల్లపాలెం పంచాయితీ మరకవారిపాలెంకు చెందిన మరక రాజేష్(24)అనే గ్రామ వాలంటీర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. కర్లపాలెం ఎస్సై శివయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెదగొల్లపాలెం పంచాయితీలో గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తున్న మరక రాజేష్ తెల్లవారుజామున దాదాపుగా రెండు గంటల సమయంలో వారి పాత ఇంట్లో ఉరివేసుకొని ఉండటాన్ని అతని కుటుంబసభ్యులు గుర్తించారు. వెంటనే వారు



రాజేష్‌ను కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వాలంటీర్ రాజేష్ మృతిపై విచారణ జరుగుతుందని త్వరలో వివరాలను వెల్లడిస్తామని ఎస్సై చెప్పారు. రాజేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# సింగిల్ మేజర్ ప్రోగ్రాం ఎంతో ప్రయోజనకరం

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో శుక్రవారం డిగ్రీ కోర్సుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ ప్రోగ్రామ్‌పై అవగాహనా సదస్సు జరిగింది. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ విధానం వల్ల విద్యార్థికి సబ్జెక్టుపై పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. విషయం కూడా పూర్తిగా బోధపడుతుందని చెప్పారు. విద్యార్థి నాలుగు సంవత్సరాల ఆనర్సు డిగ్రీ పూర్తి చేసిన తరువాత ఒక సంవత్సరములోనే పిజి



కోర్సు పూర్తి చేసుకొనే సౌలభ్యం ఉందన్నారు. నాలుగు సంవత్సరాల ఆనర్సు విత్ రీసెర్చ్ పూర్తి చేస్తే నేరుగా విశ్వవిద్యాలయములో పరిశోధన చేసేందుకు చేరవచ్చున్నారు. పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాల్సిందే

- ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** ఇంటి నివేశన పట్టా పొందిన ప్రతి లబ్దిదారుడు ఇంటి నిర్మాణాలు చేపట్టాల్సిందేనని ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ శ్రీనివాసరావు మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు, గోళ్ళమూడిపాడు, దొప్పలపూడి, మునిపల్లె గ్రామాల్లోని



లేఅవుట్లను పరిశీలించారు. ఇంటి నిర్మాణాలు చేపట్టకపోవడానికి కారణాలను లబ్దిదారులను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం లబ్దిదారులకు మంచి అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, సిమెంట్, ఐరన్ తదితరాలను రాయితీపై ఇస్తుందన్నారు. డ్వా క్రా గ్రూపులో సభ్యులైనట్లయితే మరికొంత రుణ సదుపాయం కలుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జగనన్న కాలనీలలో అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఎంపిడిఓ ఇన్‌చార్జి ఈఓపిఆర్డీ వి.జ్యోతి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గృహనిర్మాణశాఖ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# లయన్స్ జోన్ ఛైర్మన్‌గా పరాశరం రంగవల్లి

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ అధినేతలు పలువురికి పలు బాధ్యతలు అప్పగిస్తూ పదవులను కట్టబెట్టారు. అందులో లయన్స్ జోన్ ఛైర్మన్‌గా పరాశరం రంగవల్లిని నియమిస్తూ ఎంజెఎఫ్ గవర్నర్ మేళం కృపానందం ఉత్తర్వులు జారీ చేశారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళ నూతన



కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ నూతన కార్యవర్గం జూలో ఒకటో తేదీ నుంచి ఒక సంవత్సరం పాటు అమలులో ఉంటుంది. నూతన అధ్యక్షురాలుగా మన్నవ అనసూయాదేవిని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకొన్నారు. కార్యదర్శిగా పి.శేషుకుమారి, కోశాధికారిగా బి.శబలాదేవిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు నూతన సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.అమరేశ్వరి, బి.నాగమంజరి, జి.కృష్ణకుమారి పాల్గొన్నారు.

# ఒకటో తేదీ నుంచి జగనన్న సురక్షా కార్యక్రమం

**పొన్నూరు,జూన్ 23,ప్రభాతవార్త:** ఒకటో తేదీ నుంచి మండలంలో జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడిగోపుల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మండలంలో మొత్తం రెండు టీములు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయన్నారు. ఒక టీముకు ఎంపిడిఓ, డిప్యూటీ తహశీల్దార్, మరొక టీముకు తహశీల్దార్, ఇన్‌చార్జి ఈఓపిఆర్డీ ఉంటారన్నారు. ఒకటో తేదీన మామిళ్ళపల్లి, వెల్లలూరు, 4న



దొప్పలపూడి, బ్రాహ్మణకోడూరు, 6న ఆరెమండ, పచ్చలతాడిపర్రు, 11న దండమూడి, మన్నవ, 13న కట్టెంపూడి, మునిపల్లె, 15న ఉప్పరపాలెం, సీతారామపురం, 18న నండూరు, పెదపాలెం, 20న ములుకుదురు, మాచవరం, 22న వడ్డిముక్కల, కొండముది, 25న చింతలపూడి, కసుకర్రు సచివాలయాల పరిధిలో జరుగుతుందన్నారు. సిబ్బంది ఇంటింటికి తిరిగి పథకాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకోవడం, అర్హులైనవారిని గుర్తించడం, వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.

# వస్తాద్ గుర్తు పెట్టుకో...చవాకులు పేలితే ఊరుకోను

**- మాజీమంత్రి కన్నా, పవన్‌కళ్యాణ్‌పై అంబటి ధ్వజం**



**సత్తెనపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** ఒకాయన వారాహిమీద ఊగిపోతున్నాడు, సినిమా అనుకున్నాడు. ఏ గుర్తుపై పోటీ చేయాలో సందిగ్ధంలో ఉన్నాడు. అవహహన లేదు, పరిపక్వత లేదని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని అసలు పవన్‌కళ్యాణ్ రాజకీయాలకే పనికిరాడని నిప్పులు చెరిగారు రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ మరో వస్తాదు వచ్చాడు. నన్ను పోలీస్‌స్టేషన్లో పెడతానంటాడు. నీ ప్రక్కనున్న పచ్చ చొక్కాలను అడుగు తెలుగుదేశం వారికి పని చేసి పెట్టాను. వస్తాద్ గుర్తు పెట్టుకో...పార్టీలు, నియోజకవర్గాలు మారొచ్చి నాపై అవాకులు, చవాకులు పేలితే నియోజకవర్గ ప్రజలు ఊరుకోరు. అంబటి పారిపోడు. సత్తెన్న సాక్షిగా సత్తెనపల్లిలోనే పోటీ చేస్తున్నానని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, వైకాపా వైద్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గజ్జల నాగభూషణ్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, చలంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలో ఆగని చంద్రన్న వరాల జల్లు ప్రచారం



**సత్తెనపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ నవ్యాంధ్ర ప్రజలకు భరోసా కల్పించే భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 22వ వార్డులో పర్యటించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టిడిపిని గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలన్నారు. చంద్రబాబుతోనే మంచి పాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కటకం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం



**రాజుపాలెం, జూన్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శుక్రవారం బాలవికాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస్‌కోఆర్డినేటర్ జె.కిషన్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2010వ సంవత్సరం జూన్ 23న అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి వితంతువులు ఎన్నో సమస్యలతో, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో ఇప్పటికీ ఎన్నో గ్రామాల్లో ఉన్న వితంతువులు మూఢనమ్మకాలు, ఆచారాల పేరుతో ఎంతో క్షోభను అనుభవిస్తున్నారన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన విధంగా నూతన ఆవిష్కరణలు - సాంకేతికతతో లింగ సమానత్వం అనే అంశాల ఆధారంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వితంతువుల పట్ల జరుగుతున్న వివక్షతను రూపుమాపేందుకు పలు రాష్ట్రాల్లో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం పి.శైలజా మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.కిషన్, సర్పంచ్ పులిబండ్ల అశోక్, ఎంపిటిసి బత్తుల సాంబశివరావు, హెచ్‌ఎం పి.శైలజ, ఎన్.రాజు, ఎం.గణేష్, వెంకట్, గుంటక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయకు ఎంపికైన మహీధర్, బాలాజీ నాయక్




**రాజుపాలెం, జూన్ 23 ప్రభాతవార్త :** మండల హెడ్ క్వార్టర్‌లోని నవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మాదాసు మహీధర్ (నాగవరం), ఆడావత్ బాలాజీనాయక్ (మాచాయపాలెం) గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన జవహర్ నవోదయ కి పరీక్షలు రాయగా గురువారం రిజల్ట్స్ రావడంతో రాజుపాలెం నవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులైన వీరి ఇరువురు ఎంపిక కావడంతో స్కూల్ టీచర్స్ ఆనందం వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యార్థి తల్లిదండ్రులు రాజుపాలెం నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ పత్తి రామారావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ పత్తి రామారావు మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థులు జవహర్ నవోదయకి సెలెక్ట్ కావడం ఎంతో సంతోషంగా ఉందని, మా స్కూల్ నుండి ప్రతి ఏటా ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు ఎంపికవుతున్నారని, ఇందుకు కారణం మా టీచర్స్ హార్డ్ వర్క్, విద్యార్థులు చదువుకోవాలనే పట్టుదల వలన ఈ విషయాలు సాధిస్తున్నామని తెలిపారు. ముందుగా స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**పెదకూరపాడు, జూన్ 23 ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు జాతీయవాద ముఖ్య నేత శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఆత్మ బలిదాన దివాస్ ను పల్నాడు జిల్లా అమరావతి మండలంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరావతి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో భాగంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రముఖ జాతీయవాద నేతలలో శ్యాంప్రసాద్ ముఖర్జీ ముఖ్యుడు. 1951లో భారతీయ జన సంగ్ పార్టీని స్థాపించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆధునిక హిందుత్వం హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడన్నారు. జూలై 6 1901 జన్మించారు. మే 23 1953లో మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోగినేని వెంకటరమణ, పల్నాడు జిల్లా సెక్రటరీ కోలా వెంకటేశ్వరరావు, అమరావతి మహిళా మండలి అధ్యక్షురాలు బంక స్వాతి, ఎస్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నేలపాటి జైకుమార్, పెదకూరపాడు నియోజకవర్గ యువ మోర్చా ఇన్‌చార్జి నారా దాసు, నరసింహారావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు నేరెళ్ళ హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మద్ది ధాత్రి నారాయణ, అమరావతి మండల ఎస్సీ మోర్చా రత్నబాబు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# నియోజకవర్గంలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన



**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం పర్యటించారు. మినీ మేనిఫెస్టో ప్రచార యాత్రను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తనకు స్వాగతం తెలుపుతున్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం పార్టీ అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళామని, వారి స్పందన బాగుందన్నారు. అన్నివర్గాలలోనూ మినీ మేనిఫెస్టో పట్ల అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. అధికారపార్టీ పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. తిరిగి గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చేది తక్కువ అని పన్నుల పేరుతో వసూలు చేస్తుంది ఎక్కువ అన్నారు. గ్రామస్తులు చూపుతున్న ఆదరణ మరువలేనిదని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# మహంకాళి అమ్మవారి దేవస్థానం రూ.4 కోట్లతో అభివృద్ధి



**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని రూ.4 కోట్లతో పునర్ నిర్మాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి అధ్యక్షతన భక్తులు, ప్రముఖులు, దాతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.4 కోట్లతో ఆలయాన్ని పునర్ నిర్మాణం చేసుకోవడం సంతోషమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆలయాన్ని దినదినాభివృద్ధి చేసేందుకు గడిచిన నాలుగేళ్ళలో అనేక చర్యలను తీసుకున్నామని తెలిపారు. అమ్మవారి విగ్రహాన్ని కదల్చకుండా అదే స్థానంలో ఉంచి నూతన ఆలయాన్ని రాతితో నిర్మించేందుకు నిర్ణయం జరిగిందన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి నియోజకవర్గ ప్రజలు, భక్తులు, దాతలు ముందుకు వచ్చి తమవంతు చేయూతను ఇవ్వాలన్నారు. దాతలు ఇచ్చే విరాళంపై ఆదాయపు పన్ను మినహాయింపు, పన్ను రాయితీ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన



**రొంపిచర్ల, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. నల్లగార్లపాడు గ్రామంలో శిలువ నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భూమిపూజను నిర్వహించారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు తనవంతు ప్రోత్సాహం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**నరసరావుపేట టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :** బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జనసంఘ్ సంస్థాపక అధ్యక్షులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 70వ వర్ధంతిని నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఇత్తడి కిరణ్‌కుమార్, కాకుమాను కోటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్యామ్‌ప్రసాద్ ఆలోచన విధానం మేరకు ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా, ముద్ర యోజన తదితర పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చేయాలని ఆయన ప్రయత్నించారని తెలిపారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలను సమ దృష్టితో చూడాలని, ప్రజల హక్కులను కాపాడాలని శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ కోరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెఎన్‌టియు అధ్యాపకుల వినతిపత్రం



**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద అధ్యాపకులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మణికంఠ మాట్లాడారు. చాలిచాలని జీతాలతో ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కనీస వేతనాలను తమకు ఇవ్వడం లేదన్నారు. తమకు అర్హత ఉన్నప్పటికీ తక్కువ వేతనం ఇస్తున్నారన్నారు. యుజిసి స్కేల్ ప్రకారం కనీస వేతనం ఇప్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సి.హెచ్.రాకేష్, హరికృష్ణ, చైతన్య, సాయిప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, డ్రస్సులు, మెటీరియల్ పేరుతో దోపిడి అరికట్టాలి



**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, డ్రస్సులు, మెటీరియల్ పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని సిపిఐ నాయకులు విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ మేరకు వారు ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన సిపిఐ నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ మాట్లాడారు. పట్టణంలో ప్రైవేట్ స్కూల్స్, కార్పోరేట్ స్కూల్స్ పోటీపడి మరీ పేద, మధ్యతరగతి ప్రజల వద్ద నుండి విచ్చలవిడిగా ఫీజుల పేరుతో దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్-1ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినా ఏ స్కూల్ కూడా అమలు చేయడం లేదన్నారు. ఐదు అంతస్తుల బిల్డింగ్‌ను కట్టి కనీసం లిఫ్ట్, ఇతర మౌలిక వసతులు కల్పించడం లేదని, విద్యాశాఖ అధికారులు ఈ సమస్యపై ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని సిపిఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నజాన్‌సైదా, నాయక్, ఆనంద్, జగన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రాష్ట్ర లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు



**నరసరావుపేట, జూన్ 23 ప్రభాతవార్త :** రాష్ట్ర లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. శాలువా, బొకే అందజేశారు. రాష్ట్ర మున్సిపల్ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జూలై 2వతేదీన జరుగుతున్నట్లు వారు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఈ సందర్భంగా వారు ఆయనను కోరారు. అనంతరం వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, వినియోగదారులకు వారధిగా వ్యవహరించడాన్ని ప్రశంసించారు. లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ ఎదుర్కొంటున్నటువంటి ఏవైనా సమస్యలుంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అనంతరం అసోసియేషన్ నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చేపూరు శ్రీనివాసకుమార్, ముఖ్య కార్యదర్శి కె.విజయకృష్ణ, కార్య నిర్వహణ కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి, సహాయక కోశాధికారి షేక్.హుదయతుల్లా, ఉపాధ్యక్షులు బి.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**నూజెండ్ల, జూన్23, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో సెంట్రల్ లైటింగ్, వి. అప్పాపురం గ్రామంలో విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి, రైతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేదల ఆర్యోగానికి వైకాపా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాలతో రైతులకు నాణ్యమైన సేవలను అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మార్కెట్ యాడ్ ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, వైస్ ఛైర్మన్ కొమిరిశెట్టి రామారావు, యాడ్ మాజీ ఛైర్మన్లు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, గంధం బాలిరెడ్డి, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి, వైకాపా నాయకులు వంగూరి ప్రసాద్, ముప్పరాజు వెంకటేశ్వర్లు, పారా వెంకటేశ్వర్లు, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి, అరుంధతి కాలనీలో గడప-గడపకు మన ప్రభుత్వం



**వినుకొండ, జూన్23, ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి, అరుంధతి కాలనీ నందు జరిగిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి ద్వారా పొందిన లబ్దిని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం సీఎం జగనన్నది అని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీపై అవగాహన శిక్షణ కార్యక్రమం



**నూజెండ్ల, జూన్23, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, వాలంటీర్లకు లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ పి. ప్రభాకర్ లెప్రసీ వ్యాధి లక్షణాలు గుర్తించే విధంగా అనేక అంశాలపై మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16 తేది వరకు ప్రతి ఆశా కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించి వ్యాది లక్షనాలు ఉన్న వారిని గుర్తించి నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మాల కొండయ్య, విమలకుమారి, వీరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన భూమి పూజ



**బొల్లాపల్లి, జూన్23, ప్రభాతవార్త:** మండలంలోని గుంగులపాలెం ఎస్సీ కాలనీ నందు అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాలమహానాడు రాష్ట్ర ఆధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ, జూన్23, ప్రభాతవార్త:** స్థానిక వెల్లటూరు రోడ్డులోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయం ప్రతిష్ట కార్యక్రమం 16 రోజుల పండగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కనపర్తి వెంకట్రావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు భారీ అన్నదాన చేశారు.

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దివస్



**వినుకొండ, జూన్23, ప్రభాతవార్త:** జాతీయవాది, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఆయన స్పూర్తిగా ప్రతి వ్యక్తి నడుచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లెనిన్, రాఘవులు, మేడం రమేష్, సుజాత పాల్గొన్నారు.

# ఐఐటిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**వినుకొండ, జూన్23, ప్రభాతవార్త:** ఐఐటి అడ్వాన్స్ ప్రవేశ నందు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గ్రోయింగ్ కిడ్స్ కిండర్ గార్డెన్ స్కూల్ నందు బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో జఫ్రుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను సన్మానించి ప్రసంగించారు. కార్యక్రమంలో బి. వి నాగేశ్వరరావు, కౌన్సిలర్ ఎం.ఎస్.కె బాషా, డైరెక్టర్ చేకూరి ఏడుకొండలు, బీఈడి కాలేజి కరస్పాండెంట్ గాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం



**రాజుపాలెం, జూన్ 23 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలోని వారికి రాజుపాలెం కి చెందిన పొత్తూరి చెన్నకృష్ణయ్య రిటైర్మెంట్ ఉపాధ్యాయులు 5వ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకృష్ణయ్య అన్నయ్య పట్టాభిరాములు మాట్లాడుతూ అనాధాశ్రమం ఏర్పాటు వారి యోగ క్షేమాలు హర్షనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు మాట్లాడుతూ పొత్తూరి చెన్నకృష్ణయ్య ఉపాధ్యాయునిగా ఆయన ఎక్కడ పని చేసినా ఆయా పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. తన కళ్ల ముందు పేదవాళ్ళు ఆకలి అని అడిగితే చెలించి ఎంతో మందికి ఆకలి తీర్చారని పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆయన సొంత ఖర్చులతో సహాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు పొత్తూరి పట్టాభిరాములు జయలక్ష్మి , నాగేశ్వరరావు, చిట్టెమ్మ, వెంకటేశ్వర్లు లక్ష్మి, నరసింహారావు పద్మ, శ్రీధరరావు అరుణ, పూర్ణచంద్రరావు పల్లవి, హనుమాయమ్మ, నందకిషోర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశ్రమానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావుకు తెలియజేశారు.

# కాలనీలో మౌలిక వసతులు అమోఘం

**భట్టిప్రోలు,జూన్ 23, ప్రభాత వార్త** : గతంలో ఏనాడూ లేని విధంగా రాష్ట్రంలో 31లక్షల నివేశన స్థలాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిదేనని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన భట్టిప్రోలు జగనన్న కాలనీలో నిర్మాణంలోనున్న గృహాలను ఆయన పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అంతుకు ముందుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు కాలనీలో జరుగుతున్న పనులు, మౌలిక వసతులపై గృహ నిర్మాణదారులతో మాట్లాడి అభిప్రాయ సేకరణ చేశారు. అనంతరం కొంత వ్యవధిలో మంత్రి కాలనీకి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని నివేశనా స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించడం జరుగుతుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు కులము, మతము, చూడకుండా పార్టీ ప్రాంతీయ వర్గ విబేదాలు లేకుండా ఆఖరికి తెలుగుదేశం వారికి కూడా పథకాలను వారికి ఇష్టం ఉన్నా లేకపోయినా ఇంటింటికి వెళ్ళి అందిస్తున్నామని ఆయన అన్నారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు ఏనాడు ఒక్క సెంటు పేద వారికి ఇవ్వలేదని, తగుదు నమ్మ అంటూ వారి పార్టీ వారు కాలనీలో తిరగటం సహేతుకం కాదన్నారు. వారు పసుపు జెండాలు పట్టుకుని కాలనీలో తిరగడానికి ఏ అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు. కాలనీలో విద్యుత్, త్రాగునీరు అందుబాటులో ఉన్నాయన్నారు. మేము నిర్మించే కాలనీలు ఒక ఊరును తలపిస్తాయని ఆయన అన్నారు. గతంలో చంద్రబాబు చేత ఒక్క సెంటు పేదలకు నివేశన స్థలం ఇప్పించలేదని ఇక్కడ నాయకులు ఏ అర్హతతో ఇక్కడ తిరుగుతున్నారని ఆయన విమర్శించారు. గృహ లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మీ అవసరాలను తీర్చే విధంగా నేను కృషి చేస్తానని అధైర్య పడవద్దు అన్నారు. మంత్రి వెంట మండల వైస్ ఎంపిపి కౌతరపు పిచ్చియ్యశాస్త్రి, గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, చెన్నయ్య, ఉప సర్పంచ్ బూర్లె రామప్రసాద్, జడ్పిటిసి తీరువీధుల ఉదయభాస్కరి, బాలాజీ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం, నాయకులు వేల్పూరి బాలసుబ్రమణ్యం, పప్పుల గ్రేట్ అరుణ్‌శాస్త్రి, మోర్ల కోటేశ్వరరావు, పంచాయితీ సభ్యులు కుక్కల వెంకట రామయ్య, కొలుసు శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భట్టిప్రోలు రైతులకు ప్రతి సంవత్సరం ఇబ్బందిగా తయారైన కనగాల అప్పల్యాండ్‌ను పరిశీలించి అందులో ఉన్న గుర్రపు డెక్కను, తూటికాడను యుద్ధప్రాతిపధికన తొలగించాలని అక్కడున్న అధికారలుకు ఆయన తెలిపారు.



# జగనన్న సురక్ష పథకంపై వార్డు కౌన్సిలర్లు అవగాహన పెంచుకోవాలి

**తెనాలి,జూన్ 23, ప్రభాత వార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే విధంగా నిర్ణయాత్మకమైన విధానాలతో ముందుకు వెళుతున్నారని వార్డు కౌన్సిలర్లు సురక్ష పథకం పట్ల పూర్తి అవగాహనతో మెలగాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాలులో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై వార్డు కౌన్సిలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. షుమారు రెండు గంటల పాటు కొనసాగిన ఈ సదస్సుకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ఆవశ్యకతను కౌన్సిలర్లకు వివరించారు. తమ సుదీర్ఘ ఉపన్యాసంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేపడుతున్న కార్యక్రమాల ప్రాధాన్యతను వివరిస్తూ సురక్ష పథకం ద్వారా ప్రజల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మమేకమవుతూ వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, మరో వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# చేనేతల రాతలు మార్చేలా వెబ్‌సైట్ రూపకల్పన

**భట్టిప్రోలు,జూన్ 23, ప్రభాత వార్త** : నేతన్నల తలరాతలు మార్చేలా వీవర్స్‌డైరెక్ట్ ఇన్ పేరుతో ఒక వెబ్‌సైట్‌ను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంబించారని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పులి మీ దోలా శివకుమార్ అన్నారు. శుక్రవారం శివకుమార్ మాట్లాడుతూ చేనేతలకు అధునాతన శిక్షణ, ఉత్పత్తులు నేరుగా మార్కెటింగ్ చేసుకునేలా దీనిని రూపకల్పన చేశారన్నారు. ఈ వెబ్‌సైట్ ద్వారా దళారుల వ్యవస్థ లేకుండా నేరుగా విక్రయాలు చేసుకోవడం వల్ల నేతన్నలకు శ్రమ, ఫలించి ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని కార్పోరేట్ సంస్థలతో పరస్పర సంబంధాలు ఏర్పరచుకుని ప్రపంచ వ్యాప్తంగా ఏ ప్రాంతం నుంచైనా ఆర్డర్ తీసుకొని విక్రయాలు చేసుకోవచ్చుని తెలిపారు. ఇది విజయ వంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారన్నారు. సమావేశంలో మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల శివప్రసాద్, పట్టెం గోపాలరావు, కుంచర్ల చంటి, గాత్రం బాలకృష్ణ, పోలిశెట్టి తిరువెంగళం పాల్గొన్నారు.

# నిర్ణీత తేదీ లోగా నీటి తీరువా వసూలు చేయాలి

### తహశీల్దార్ నాంచారయ్య

**కొల్లివర,జూన్ 23 ప్రభాతవార్త:** నీటి తీరువాపై వీఆర్‌వోలు రైతులకు ముందస్తుగా తెలియజేసి,నిర్ధేశించిన తేదీలోగా వసూళ్ళు చేయాలని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర రెవిన్యూ కార్యాలయంలో విఆర్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ వీఆర్ఓలు నీటి తీరువా వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయించాలన్నారు.విఆర్ఓలు రైతుల సహకారాన్ని తీసుకుని నూటికి నూరు శాతం నీటి తీరువా వసూళ్ళు చేయాలన్నారు.మండలంలో 2022..2023 సంవత్సరానికి గాను 58 లక్షల రూపాయలు నీటి తీరువా వసూళ్ళు చేయాల్సి ఉండగా ఇప్పటికి రూ.32 లక్షలు మాత్రమే వసూళ్ళు అయిఆనట్లు చెప్పారు.నీటి తీరువా వసూళ్ళపై ప్రత్యే దృష్టి పెట్టాలన్నారు.సమావేశంలో ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి,ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# కుష్టువ్యాధిపై జూన్ 26 నుంచి జూలై 16 వరకు ర్యాలీలు

### వైద్యాధికారి వేముల ప్రియాంక

**కొల్లివర,జూన్ 23 ప్రభాతవార్త:** కుష్టువ్యాధిపై అవగాహన కలిగించటానికి ఈ నెల 26 వ తేదీ నుంచి జూలై 16 వ తేదీ వరకు గ్రామాల్లో ర్యాలీలు,అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుష్టువ్యాధి నిర్మూలనపై ఆరోగ్య సిబ్బంది,ఎఎన్ఎంలు,ఆషా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ ప్రాథమిక దశలో కుష్టు వ్యాధిని గుర్తించవచ్చున్నారు.చర్మం రాగివర్ణం కలిగి ఉండి స్పర్శలేని మచ్చలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.సమిష్టి కృషితో కుష్టువ్యాధిని నిర్మూలించాలన్నారు.సమావేశంలో ఆరోగ్య అధికారిణి స్వరూపరాణి,ఆరోగ్య విస్తరణాధికారి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి బలిదాన్‌దివస్

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** పట్టణంలో బిజెపి కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ టి జయరామిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రణాలను తృణప్రాయంగా సమర్పించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిమూలం గురుస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలో బిజెపి పల్నాడు జిల్లా ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి పూలామాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా బిజెపి చిలకలూరిపేట కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి పాల్గొని దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జి అన్నారు. ఆయనను ఈ రోజు గుర్తు చేసుకోవడం మన అందరి భాద్యత అని తెలియచేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గోరంట్ల పిచ్చయ్య, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి వంకాయలపాటి వంశీ, ఓబిసి పట్టణ అద్యక్షుడు షేక్ ఇస్మాయిల్, పొతూ_రి బ్రహ్మానందం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# జస్టిస్ శంకర్‌నారాయణకు వినతి

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న పిరమలైకల్లర్ కులానికి చెందిన వారు తమను ఎపి గెజెట్‌లో చేర్చాలని గత 5,6 సంవత్సరాలుగా నాయకులను, మంత్రులను కలసి వినతిపత్రాలు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించమని కోరుతున్నారు. ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వీరిని ఎపి గెజెట్‌లో చేర్చమని రికమండషన్ లెటర్‌ను నాయకులకు ఇచ్చారు. శుక్రవారం పిరమలై కల్లర్ సంఘనాయకులు బీసి వెల్ఫేర్ బోర్డ్ సభ్యుడు, జస్టిస్ శంకర్‌నారాయణ్‌ను కలిసి తమ వినతిపత్రంతో పాటు మంత్రి ఇచ్చిన రికమండేషన్ లెటర్‌ను ఆయనకు అందించారు. ఈ సందర బ్బంగా జస్టిస్ శంకర్‌నారయణ్ ఎపి గెజెట్‌లో పిరమలై కల్లర్ కులాన్ని చేరే్చందుకు సానుకూలత వ్యక్తం చేశారని, తప్పకుండా చేర్చి కుల ధృవీకరణ పత్రాలను వచ్చే విధంగా చూస్తాము అని చెప్పినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు పి ఈశ్వర్, కార్యదర్శి నటరాజ్ వెంకటేష్, స్టేట్ వరి ౭ంగ్ ప్రెసిడెంట్ సంజయ్ మురుగన్,జిల్లా సెక్రటరి ఆర్ ఈశ్వర్, ట్రెజరర్ చెల్లపాండే తదితర నాయకులు పాల్గొన్నారు.



# 'మాదిగల జనజాగృతి సభను జయప్రదం చేయండి'

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** మాదిగల జనజాగృతి సభలను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మాదిగల జనజాగృతి మహసభల కరపత్రాలను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా ఇన్‌చార్జి కోట సుబ్బుమాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిలుగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అడపామోహన్, రాష్ట్ర కో ఆర్డినేటర్ ఏటుకూరి విజయ్‌లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజెపి, రా ష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపిలు రాబోవు రోజులలో ఎస్సీవర్గీకరణ చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఈవూరు రాంబాబు మాదిగ, మండల అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాదిగ, టౌన్ అధ్యక్షుడు తాతపూడి యేసు మాదిగ, మండల కన్వీనర్ తమ్ములూరు ఇశ్రామేలు మాదిగ, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి గోల్లమూడి రాజశేఖర్, ప్రత్తిపాటి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ జంగా సుజాత

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** పట్టణంలోని 38వ వార్డుకు చెందిన మొండిబండ సంఘం చేపల వేంకటేశ్వర్లు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్, జంగా సుజాత వేంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అనంతరం మట్టిఖర్చుల నిమిత్తం రూ10వేలు వారి కుటుంబసభ్యలకు అందించి తన మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా వినాయకరావు, ఆరికట్ల భూలక్ష్మి, నాగూల్‌మీరావలి, దాసరి మాధవి తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపురంలో చిరు వ్యాపారులకు నారా ఫౌండేషన్ చేయూత

**యడ్లపాడు, జూను 23, ప్రభాతవార్త** : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం నారా ఫౌండేషన్ అధ్వర్యంలో చిరువ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ నిర్వహించారు. గ్రామానికి చెందిన బిరుదు శ్రీను, షేక్ మస్తాన్‌వలి, దావల నాగేంద్రం, పుల్లగూర రహేలులకు టిఫిన్, తోపుడు బండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి సభ్యురాలు పాపసాని రాజేశ్వరి, మాజీ సర్పంచ్ పావులూరి శ్రీనివాసరావు, పుల్లగూర జాన్, పుల్లగూర సునీల్ మండల టిడిపి పార్టీ సెక్రటరీ, ఎంపీటీసి పుల్లగూర రాజేష్, గ్రామ టిడిపి అధ్యక్షురాలు పావులూరి రాధ, ఉపసర్పంచ్ పెద్ది సామ్రాజ్యం, మాజీ సర్పంచ్ ఎలికా రాఘవులు, పాలకేంద్రం అధ్యక్షులు పావులూరి శ్రీనివాసరావు, పి చంద్రశేఖర్, పి శంకర్‌రావు, బి శ్రీనివాసరావు, పి ఉమామహేశ్వరరావు, వి హరిబాబు, కె వెంకటేశ్వర్లు, కె సాయి క్రిష్ణ, పి యశ్వంత్, పి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మాచర్ల, జూన్ 23 ప్రభాతవార్తః** పట్టణంలోని బస్టాండ్ వద్ద గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో నూతన శిలా విగ్రహాలను ప్రతిష్టించి 16 రోజులు గడిచిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, ప్రకాశం, బాపట్ల నియోజకవర్గాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

**దాచేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త:** మండలంలోని కేసానపల్లి గ్రామంలో నున్న మండల పరిషత ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయడం జరిగింది.అప్ గ్రేడ్ అయిన జెడ్పీ హైస్కూల్‌ను రీ ఓపెనింగ్ గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేసారు.పాఠశాలలో నాడు-నేడు ద్వారా నిర్మించిన అదనపు గదులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలగా వున్న స్కూల్‌ను అప్‌గ్రేడ్ హైస్కూల్‌గా చేయడం వలన విద్యార్థులు ఎక్కడికి పోవాల్సిన అవసరం లేకుండా ఇదే పాఠశాలలో చదువుకొనేలా చేయడం జరిగిందన్నారు.విద్యార్థులకు మన ముఖ్యమంత్రి అమ్మవడి,విద్యా కానుక,మధ్యాహ్న భోజనం ఇలా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు ద్వారా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

**తేదేపా నేతలపై విరుచుకుపడ్డ కాసు మహేష్‌రెడ్డి :-** ఈ సంరదృంగా విలేకరుల సమావేశంలో కాసుమహేష్‌రెడ్డి మాట్లాడుతూ ,తెలుగుదేశం నాయకులలా చేతగాని దద్దమ్మలం కాదని,తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్ళలో 15శాతం పిడుగురాళ్ళ బైపాస్ పనులు పూర్తి చేస్తే ఈ నాలుగేళ్ళలో 75శాతం బైపాస్ పనులు పూర్తి చేసామని ఆర్ఓబి కూడా పూర్తి చేసి 100శాతం పిడుగురాళ్ళ బైపాస్ పూర్తి చేసి పిడుగురాళ్ళకు ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం అవుతుందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో గురజాలలో ఒక ఉరికి మంచినీరు ఇచ్చారా?ఒక కాలేజీ కట్టారా?ఒక ఆసుపత్రి కట్టారా?ఒక కాలనీకి 500 ఇళ్ళ పట్టాలు ఇచ్చిన దాఖలాలు వున్నాయా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.మీరు గుంటూరులో కూర్చొని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకోవడం తప్ప దేనికి పనికిరారని ఎద్దేవా చేసారు.ఇలానే మీరు పర్మినెంట్‌గా పోస్టు పెట్టుకొనే పోస్టులోనే ఉండిపోతారని అన్నారు.గురజాల నియోజకవర్గంలో3500కోట్లతో అభివృద్ధి చేసామన్నారు.తెలుగుదేశం వాళ్ళకు చేతకాలేదు మేము చేస్తుంటే విమర్శలు చేస్తారని అన్నారు.ఈ కార్యాక్రమంలో పాఠశాల హెచ్‌యం,ఉపాధ్యాయులు,దాచేపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య,జెడ్పీటిసీ ప్రకాష్‌రెడ్డి,మండల పార్టీ కన్వీనర్ కోటా కృష్ణ,కేసానపల్లి సర్పంచ్ కోటేశ్వరరావు,మందపాటి రమేష్‌రెడ్డి,కేసానపల్లి వైపాకా నేతలు పాల్గొన్నారు.



# 10వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**చిలకలూరిపేట, జూన్23, ప్రభాతవార్త:** పట్టణంలో 10వ వార్డులో శు క్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. మంత్రి రజినికి వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వార్డు మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి వార్డులో పర్యటించి గత నాలుగేళ్లలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియచేసారు. అనంతరం లబ్ధిపొందిన బుక్‌లెట్‌ను ఆయా ఇంటి యాజమానులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాదీవెన, వసతిదీవెన, రైతుభరోసా, నవరత్నాల వంటి పథకాలను బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగనన్న అందించిరన్నారు. జగనన్నకు రాబోయే రోజులలో మనం అందరం అండగా నిలబడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మర్రి బషీర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైకాపా కార్యాలయంలో మంత్రి విడదల రజనీ పుట్టినరోజు వేడుకలు

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ముందస్తు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎర్పాటుచేసిన భారీకేక్‌ను మంత్రి విడదల రజిని కట్‌చేశారు. అనంతరం వైసిపి నాయకులు, మంత్రి మామగారైన విడదల లక్ష్మీనారాయణ, వైసిపి యువనాయకుడు విడదల గోపి తొలుతగా మంత్రి రజనీకి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి మంత్రిని సత్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని బొకేలు, పుష్పగుచ్చాలు అందించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఎర్పాటుచేసిన భారీకేక్‌ను ఆమె కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పార్ట్టీలో వివిధ హోదాలలో పనిచేస్తున్న రాష్ట్ర, గ్రామ, పట్టణ, నాయకులు, మూడుమండలాల ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.



# షేక్ రషీద్‌కు 'ప్రత్తిపాటి' పరామర్శ

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** పట్టణంలోని 30వ వార్డులో నివాసం ఉంటున్న షేక్ రషీద్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శు క్రవారం 30 వార్డులో రషీద్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తేళ్ల సుబ్బారావు, షేక్ ఖాదర్ మరియు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ కొనసాగుతున్న పేదలకు అన్నదానం

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** పట్టణంలో గడియారస్థంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్య ంలో అన్న మొబైల్ క్యాంటిన్ ద్వారా నిర్విరామంగా అనాధలకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని 20వ వార్డు టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం 24వరోజున అన్న మొబైల్ క్యాంటిన్ ద్వారా 550మంది పేదలకు మంచి రుచికరమైన అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు టిడిపి నాయకులు మద్ది శివశంకర్ గుప్తా, తుపాకుల అప్పారావు, కాకుమాను శ్రీనివాసరావు, కేబీరోడ్ మస్తాన్‌వలి, అద్దంకి ఉదయశంకరసింగ్, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా సేవలు అందించారు.



# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థికసాయం

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** పట్టణంలోని మద్దినగర్‌కు చెందిన ఇరువురు అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి ఒక్కొక్కరికి రూ10వేల వంతున ఆర్ధిక సహయం అందచేశారు. ఆర్థిక సహాయం అందుకున్న వారిలో సయ్యద్ మహ్మద్ ఉపిరితిత్తులు వ్యాధితో బాదపడుతున్నారు. అదేవిధంగా ఆ ప్రాంతానికి చెందిన షేక్ మునివర్ క్యాన్సర్ వ్యాదితో బాధపడుతున్నారు. వారిద్దరికి ఒకొక్కరికి రూ 10వేల వంతున ఆర్ధిక సహయాన్ని జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమంలో జాన్‌సైదాతో పాటు 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ వేటపాలం సుభాని, గొంటు శ్రీనివాసరెడ్డి, పోతవరం సర్పంచ్ భాష, కరిముల్లా,ఎన్ సుబ్బారావు,ఎ శ్యాం ,మొజెస్, కరీం,ఇమ్రాన్, లాలు, ఆశిక్, సుభాని తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యకార్మికులకు దుస్తుల పంపిణీ

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కౌన్సిలర్లు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 10వవార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, తోట బ్రహ్మాస్వాములు, తాళ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి ఆశ్రమంలో వైసిపి నాయకుడు, మాజీ పిఎసి చైర్మన్ తోట బ్రహ్మాస్వాములు ఆధ్వర్యంలో మంత్రి విడదల రజిని పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊసా రమేష్, తోట వెంకటసురేష్, తోట రామయ్య, రంజిత్, తంగెళ్ల రామ్మోహన్‌రావు, పెనుగొండ మస్తాన్, చంద్రశేఖర్ తదితర వైసిపి నాయకులు పాల్గొని అన్నదానం నిర్వహించారు.



# ఈ ఏడాది నుంచి హానర్స్ డిగ్రీ కోర్సు

### -డిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత

**చిలకలూరిపేట, జూన్23,ప్రభాతవార్త:** నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ, యుజిసి వారి ఆదేశాలమేరకు ఈ విద్యాసంవత్సరం నుంచే 4సంవత్సరాల ఆనర్స్ డిగ్రి అమలులోకి రానున్నదని, స్థానిక డిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు. కళాశాలలో శు క్రవారం ఎర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ విద్యావిధానం సంపూర్ణమైన బహుళ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించబడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రొత్త విద్యావిధానంలో తనకు నచ్చినటువంటి సబ్జెక్ట్‌ను ఎంచుకొని అందులో ప్రావీణ్యతను సాధించవచ్చునని అన్నారు. బహుళ విధ ప్రవేశమరియు నిష్క్రమణ ఎంపిక అవకాశం కొత్త విద్యావిధానంలో ఉందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం కూడా ఉన్నదని ఆమె వివరించారు. భారతీయ విజ్ఞానసంబందిత కోర్సులను కూడా ఈ విద్యావిధానంలో కలవన్నారు. మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తయిన తరువాత విద్యార్థికి సర్టిఫికెట్ అందించబడుతుందని అన్నారు. రెండవ సంవత్సరం పూర్తయిన తరువాత డిప్లోమా సర్టిఫికెట ఇవ్వటం జరుగుతుందని, 3వ సంవత్సరం తరువాత డిగ్రి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, 4వ సంవత్సరం పూర్తయినతరువాత ఆనర్స్ డిగ్రి అందచేయడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో ఎఒ వెంకన్నారావు, వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌ప్రకాష్, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## సిఎం జగన్‌ను కలుసుకున్న యుపిఎస్‌పి(సిఎస్‌ఇ)-2022 ర్యాంకర్లు

**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి చెందిన 17 మంది యూపీఎస్‌పీ(సీఎస్‌ఈ)-2022 ర్యాంకర్లు శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.వారిని ఆయన అభినందించి, భవిష్యత్తులో మంచి అధికారులుగా రాణించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.వారి కుటుంబ నేపథ్యాలను తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులను, సంరక్షకులను అభినందించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలన్నారు. మంచి పరిపాలనలో భాగస్వాములై ప్రజా పాలనలో తమదైన ముద్ర వేయాలని ర్యాంకర్లను సీఎం జగన్ కోరారు. మీరంతా సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలనుంచి రావడం సంతోషంగా ఉందన్నారు.మీ తరువాత తరం వారిని చదువులో ఉత్తేజితులను చేసేందుకు కృషి చేయాలని కోరారు. సివిల్ సర్వీసుల్లో సాధించడం వెనుక పూర్తి పరిశ్రమ ఉండాలన్నారు.మన రాష్ట్రం నుంచి సివిల్ సర్వీస్సుల్లో అత్యధికంగా అభ్యర్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులందరికి మంచి భవిష్యత్తును ఇచ్చేందుకు చర్యలు తీసుకుందన్నారు.విద్యారంగంలో మంచి సంస్కరణలను తీసుకుని వచ్చినట్లు వివరించారు.

జీవీఎస్ పవన్ దత్తా(తిరుపతి), ఎం.శ్రీప్రణవ్(గుంటూరు), ఎల్.అంబికా జైన్(కర్నూలు), హబీ బుల్లా (కర్నూలు),సాహిత్య కేపీఎస్(వైజాగ్), బి.ఉమామహేశ్వరరెడ్డి(కదిరి), పి.విష్ణువర్ధ న్‌రెడ్డి (విజయవాడ), వి.లక్ష్మీసుజాత (మార్టూరు), బి.వినూత్న (ఒంగోలు), సీ.సమీర్ రాజా(ఆదోని), ఆర్.నవీన్‌చక్రవర్తి(తాళ్ళ చెరువు),వైయుఎస్ఎల్ రమణి( ఎదరాడ), టి,హేమంత్(చిలకలూరిపేట),పి.భార్గవ్(విజయనగరం), కె.శ్రీకాంత్‌రెడ్డి (శిరిగిరి పాడు), ఎం.సుజిత్ సంపత్(నందిగామ), ఎన్.కృపాకర్(కడప) సీఎం జగన్‌ను కలుసుకున్నారు.వారందరికి సీఎం జగన్ ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తామని తెలిపినట్లు సమాచారం.

## కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో చిరుతల భయం!

### దశాబ్దకాలంగా తరచూ భక్తులపై దాడులు

### కనీస జాగ్రత్తలు దిశగా కనిపించని చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**ఇప్పుడు, అప్పుడు కాదు....తరచుగా దశాబ్ధకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు,ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులు చేశాయి. మళ్ళీ తాజాగా గురువారం రాత్రి తిరుమల అలిపిరి నడకమార్గంలో 7వ మైలువద్ద అటవీప్రాంతాన్ని ఆనుకునే ఉన్న చోట చిరుతపులి రాత్రి మూడేళ్ళబాలుడు కౌశిక్‌ను నోటకరుచుకుని ఎత్తుకెళ్ళడం, స్థానికులు, పోలీసులు రాళ్ళ దాడితో అదృష్టవశాత్తు బాలుడ్ని గాయపరచి వదలిపెట్టడం తెలిసిందే. ఏకంగా మొదటిఘాట్‌కు ఆనుకునే ఉన్న 7వ మైలు ప్రాంతంలో చిరుతపులి రావడంతో నడకభక్తులు పరుగులుతీశారు. భయభ్రాంతులకు గురయ్యారు. ఒక్కసారిగా ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా ఆందోళనకరంగా మారింది. తిరుమల శేషాచలం అటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రెండేళ్ళ క్రిందట రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన ఘటన గుర్తుఉంది. అలాగే శ్రీవారి మెట్టు మార్గంలో ఏకంగా బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. మొదటిఘాట్‌లో మోకాళ్ళపర్వతం సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలో నడకదారిలో వస్తున్న భక్తులపై గత ఏడాది దాడికి ప్రయత్నించి వాహనాల రాకతో పరుగులు తీసింది. తాజాగా 7వమైలు వద్ద చిరుతపులి బాలుడ్ని నోటకంచుకుని తీసుకెళ్ళి ,గాయపరిచింది. ఈ సంఘటనతో తిరుమలకు వచ్చే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 200వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణన చేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల సమాచారం. నడకమార్గాల్లో చిరుతపులులు, ఏనుగుల సంచారం తీవ్రంగా ఉంది. ఇటీవల అలిపిరి నడకమార్గాన్ని వందకోట్ల పైగా వెచ్చించి పునర్మిర్మాణం చేశారు. అయితే భక్తుల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోలేకపోయారు. అటవీప్రాంతాన్ని ఆనుకుని వున్న నడకమార్గాల్లో రక్షణగోడల చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేస్తే ఇలాంటి ప్రమాదం ఉండదు. అయితే టిటిడి అధికారులు ఆ దిశగా దృష్టిసారించలేదనేది అర్థమవుతుంది. ఇంకా మొదటిఘాట్‌లో అధికభాగం అటవీప్రాంతానికి, నడకమార్గానికి ఆనుకునే ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భక్తుల రక్షణకు చర్యలు తీసుకుంటే తప్ప చిరుతల ప్రమాదం నుంచి భద్రత కల్పించలేరనేది భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తిరుమలకు రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుంటే ఇందులో కాలినడక మార్గాల్లో సాధారణ రోజుల్లో 20వేలమందివరకు,వారాంతంలో 40వేలమంది వరకు భక్తులు వస్తుంటారు. మధ్యాహ్నం తరువాత అలిపిరి నడకమార్గంలో భక్తులు కొండకు రావడం కనిపిస్తుంది. ఇలా అర్ధరాత్రి వరకు ఏకధాటిగా భక్తుల సంచారం ఉంటుంది. అయితే భక్తుల ప్రాణాల రక్షణకు టిటిడి తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యమనే భక్తులు చెబుతున్నారు. పైగా అటవీప్రాంతానికి ఆనుకుని ఉన్న నడకమార్గాల్లో బలమైన ఇనుపకంచె వేయడం, లేక గోడలను మరింత ఎత్తు పెంచడం జరగాలని సూచిస్తున్నారు. మరీ టిటిడి అధికారులు ఆ దిశగా మరిన్ని జాగ్రత్తలకు ఉపక్రమిస్తారని ఆశిద్దాం.

## చిరుత సంచారంతో నడకమార్గాల్లో నిబంధనలు అమలు

### అలిపిరి నడకదారిలో రాత్రి 10గంటలవరకే భక్తులకు అనుమతి

### చిరుతసంచారంపై అటవీప్రాంతంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవివెల చివర్లో శేషాచలం అటవీప్రాంతంలోని తిరుమల కాలినడకమార్గంలో 7వమైలువద్ద చిరుతపులి సంచరించి కర్నూలుజిల్లా ఆదోనికి చెందిన కౌశిక్ మూడేళ్ళ బాలుడ్ని నోటకరుచుకెళ్ళి గాయాలతో వదలిపెట్టిన ఘటన తరువాత కాలినడక మార్గాల్లో భక్తుల సంచారంపై నిబంధనలు అమలులోకి వచ్చాయి. బాలుడిని నోటకరచుకుని దాడిచేసిన చిరుత ఏడాది వయసున్నది కావడంతో బాలుడికి ప్రాణాపాయం తప్పిందన్నారు. గురువారం రాత్రి దాడిజరిగిన సమయంలో భక్తులు పెద్దగా అరవడం, రిపీటర్ స్టేషన్ నుంచి లైట్లు వేయడంతో చిరుత బాలుడ్ని వదలిపరారైంది. చిరుతసంచారం చేసిన అటవీప్రాంతాన్ని శుక్రవారం ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిఎఫ్ఒ సతీష్, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాస్, విజిఒ బాలిరెడ్డితో కలసి సందర్శించారు. ఈ ప్రాంతంలో అడుగులను బట్టి ఏడాది వయసున్న పిల్లచిరుతగా గుర్తించారు. అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం నుంచి నరసింహస్వామి గుడి వరకు చిరుత సంచరిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. ఈ కారణంగా రాత్రి 7గంటల తరువాత అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం నుండి 200మంది భక్తులను ఒక బృందంగా కలిపి పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. వీరితోబాటు సెక్యూరిటీగార్డులు ఉంటారని, భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ముందుకు సాగుతారని చెప్పారు. చిన్నపిల్లలను బృందం మధ్యలో ఉంచుకుని వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఇఒ సూచించారు. కాలినడకమార్గానికి సమీపంలోనే అటవీప్రాంతం ఉండటంతో చిరుతను పట్టుకునేందుకు ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం కెమెరా ట్రాప్స్‌కూడా సిద్దం చేశామన్నారు. శ్రీవారిమెట్టు మార్గంలో సాయంత్రం 6గంటల వరకు, అలిపిరి నడకమార్గంలో రాత్రి 10గంటల వరకు భక్తులను అనుమతినిస్తారని తెలిపారు. సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌రోడ్డులో వెళ్ళే ద్విచక్రవాహనదారుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచన చేస్తామన్నారు. ఇంకా చిరుతపులుల సంచారంనుంచి భక్తులను రక్షణకు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకునే దిశగా చూస్తామని,భద్రతను పెంపు చేస్తామని ఇఒ స్పష్టం చేశారు.



## పవన్ రాజకీయ నాయకుడు కాలేడు: సజ్జల



**విజయవాడ,జూన్23,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేననాయకుడు ఓ సినిమా నటుడు మాత్రమేనని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణుడు అన్నారు.ఆయన తనకు తానుగా ప్రకటించుకున్నంత మాత్రాన ఎప్పటికి రాజకీయ నాయకుడు కాలేడన్నారు. పవన్‌లో రాజకీయ నాయకుని లక్షణాలుంటే ఎవ్వరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అందులో ఏమీ రాసారో,తాను ఏమీ మాట్లాడు తున్నాడో తెలియకుండా వ్యవహరించడనారు.వారాహి యాత్రలో ప్రభుత్వంపై విరుచుకుపడుతొన్న జనసేన నాయకుడు పవన్‌పై సజ్జల తీవ్రస్థాయిలో స్పందిం చారు.శుక్రవారం ఆయన వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనంత అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతం దన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం కింద గవరె న్స్‌ను ప్రజలకు తీసుకుని వెళ్ళే ప్రయత్నం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదన్నట్లుగా పవన్ మాట్లాడుతున్నారన్నారు.అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని లబ్దిదారులకు కూడా పథకాలు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. టిడిపికి ఎప్పుడు ఇలాంటి ఆలోచనే చేయలేదని విమర్శించారు.చిత్తశుద్దితో ఉండటంవల్లే ఇలాంటి ఆలోచన ముఖ్యమంత్రిచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమమే చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు మింగుడు పడటం లేదన్నారు. గడప,గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ఎమ్మెల్యేలు ఆస్వాదిస్తున్నారన్నారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో కౌశిక్‌కు చికిత్స

### సాక్షాత్తు వేంకటేశ్వరుడే బాలుడిని కాపాడాడు: వైవి

**తిరుమల,జూన్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల అలిపిరి నడకమార్గంలో 7వ మైలువద్ద చిరుతపులి నోటకరచుకుని దాడిచేసిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన కర్నూలు ఆదోనికి చెందిన మూడేళ్ళ కౌశిక్‌కు తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మెరుగైన వైద్యచికిత్స అందిస్తున్నారు. చిరుత దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో ఉన్న కౌశిక్‌ను శుక్రవారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడారు. సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామివారే బాలుడ్నిప్రాణాలతో కాపాడారని విశ్వాసం వ్యక్తం చేశారు. బాలుడికి ఎలాంటి ప్రమాదం లేదని, క్షేమంగా ఉన్నాడని మరింత మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శ్రీవారిమెట్టుమార్గం, అలిపిరి నడక మార్గాల్లో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా రెండువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేస్తామన్నారు. రాత్రివేళ రెండు నడకమార్గాల్లో భక్తులనునిలిపివేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని ఛైర్మన్ తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యుల నుంచి బాలుడి ఆరోగ్యంపై ఆరా తీశారు.





మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీవీని, అనుచరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధీర్‌రెడ్డి

## మారుతున్న శ్రీకాళహస్తి రాజకీయ ముఖచిత్రం

### ఏకమౌతున్న 'దేశం' వర్గాలు

**శ్రీకాళహస్తి,జూన్ 23 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి రాజకీయ చిత్ర ముఖ చిత్రం మారుతుంది. నాలుగేళ్ళ పాటు అధికార పార్టీకి ఎదురు లేకుండా పరిపాలన సాగింది. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు పావులు కదిపారు. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీ వర్గాలను సమ న్వయం చేసి అందరిని ఏక తాటిపై నడిపించగల నాయకుడు అందరితో కలగలపుగా వ్యవహరించే తీరుకలిగిన నాయకుడు మాజీ ఎంఎల్‌ఏ ఎస్‌సివి నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి,సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పట్టు ఉన్న ఎస్‌సివి నాయుడును పార్టీలో చేరటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎస్‌సివి నాయుడు 2019 వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారు.కానీ ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో విభేదించారు.ఈ అవకాశాన్ని వైకాపా నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుర్తించి జగన్ సమక్షంలో పార్టీలో చేర్చుకున్నారు. అయితే సేవలను వినియోగించుకున్నారు.కానీ తరువాత పట్టించుకోలేదనే అసంతృప్తి చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవాలని పార్టీ వర్గాలు భావించాయి. శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, తెలుగురైతు నాయకుడు రెడ్డివారి గురువారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు,ధనంజయులు నాయుడులు ఎస్‌సివి నాయుడు ఇంటికి వెళ్ళి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎస్‌సివి నాయుడు రాజకీయ గమనం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాజకీయాల్లో తమదంటూ ఓ స్టైల్ ఉంది. అందరికి అందుబాటులో ఉంటూ ఎంతటి క్లిష్ట సమస్య అయినా పరిష్కరించగల ఎస్‌సివి నాయుడుకు తనదంటూ ఓ వర్గం ఉంది. నియోజకవర్గంలో మంచిపేరు ఉంది, ఆయన 1983లో తెలుగుదేశం పార్టీలో చేరారు.శ్రీకాళహస్తి పర్యటనకు ఎన్‌టిఆర్ వచ్చినపుడు నియోజకవర్గంలోని నాయకులు ముందుకు రాక పోగా అప్పటి విద్యార్థి దశలో ఉన్న ఎస్‌సివి నాయుడు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రత్యేక ట్రాక్టర్లు ఏర్పాటు చేసి జన సమీకరణ జరిపించారు. తరువాత పార్టీలో ఉంటూ మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సమకాలికుడుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో తనదంటూ శైలిలో వ్యవహారించే వారు. మూడు నియోజకవర్గాల్లో తమ వర్గాలను అభిమానులను సంపాదించుకున్నారు. తెలుగుగంగ ద్వారా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరందించేందుకు పంట కాలువలు తవ్వించి రైతులకు అతి సన్నిహితమయ్యారు. శాసనసభ్యుడుగా ఐదేళ్ళ పాటు జనంతో మమేకమై సమస్యల పరిష్కారంలో కృషి చేసారు. నేటి రాజీవ్‌నగర్ నిర్మాణం ఎస్‌సివి నాయుడు హయాంలోనిదే. ఇలా తెలుగుదేశం పార్టీలో తమకంటూ ప్రత్యేక అభిమానులను సంపాదించుకున్నారు.

**మారుతున్న రాజకీయ పరిస్థితిలో..** మారుతున్న రాజకీయ పరిస్థితిలో 2003లో తెలుగుదేశం పార్టీ టిక్కెట్టును ఆశించారు.కానీ 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించకపోగా ప్రతి పక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ చింతామోహన్ కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్టు ఇప్పించారు. ఆ పార్టీ టిక్కెట్టుపై పోటీ చేసి గెలిచారు. తరువాత 2009లో మళ్ళీ కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్టుపై పోటీ చేయగా తెలుగుదేశం పార్టీ నాయకుడు బొజ్జలగోపాలకృష్ణారెడ్డి చేతిలో ఓడిపోయారు.తరువాత 2014లో తన రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా సన్నిహితుల సూచనలతో తెలుగుదేశం పార్టీలో చేరారు.2019లో చివరి వరకు ఈ సారి పార్టీ టిక్కెట్టు నీకే అంటూ పార్టీ అధినేత ఊరించినప్పటికి వివిధ కారణాలతో బొజ్జల కుటుంబానికే అవకాశం కల్పించక తప్పలేదు.కానీ చంద్రబాబునాయుడు ఇరువర్గాలను సమన్వయం చేసి ఉంటే అసంతృప్తి ఉండేది కాదు. కానీ అలా చేయలేదు.ఏకపక్షంగా వ్యవహారించటంతో అలక వహించారు.ఈ అవకాశాన్ని వైకాపా అనుకూలంగా మలచుకున్నారు.ప్రస్తుతం మాతృ సంస్థలోకి వెళ్ళటానికి నిర్ణయించు కున్నారు. అందరితో సమన్వయంతో సమయస్ఫూర్తితో వ్యవహరించే ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. దాంతో తిరుపతిజిల్లాలోని తూర్పు మండలాల్లో అధికార పార్టీకి గడ్డుకాలం తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

## అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** అంతర్‌రాష్ట్ర గంజాయి రాకెట్‌ను ప్రకాశంజిల్లా పోలీసులు ఛేధించారు. వారి వద్ద నుంచి 264000 విలువ గల గంజాయి, కారును స్వాధీనపరుచుకున్నారు. కృష్ణా జిల్లా నక్కవాణి దారి గ్రామానికి చెందిన ముప్పళ్ళపూడి, మధురై తమిళనాడుకు చెందిన నిరంజన్ అను ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ముద్దాయి అయిన మహేష్ ఒక మొత్తానికి అమ్మి వచ్చిన లాభాలు వీరిద్దరూ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో సింగరాయకొండ సీఐ డి.రంగనాథ్, టంగుటూరు ఎస్సై కె.ఖాదర్ భాషలు టంగుటూరు గ్రామ పరిధిలో, ఎన్‌హెచ్16 రోడ్డుపై జెయుఎన్ఒ బేకరి ఎదురు తనిఖీలు నిర్వహించి గంజాయిని అక్ర



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మల్లికాగార్గ్

కూల్ డ్రింక్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూషన్ తీసుకొని దానిని నడుపుతూ బాగా నష్టాలు వచ్చినట్లు, రెండవ ముద్దాయి అయిన తమిళనాడుకు చెందిన నిరంజన్ ఈ వెంట్ ఆర్గనైజర్‌గా పనిచేస్తూ తనకు ఎక్కువగా ఆర్థిక సమస్యలు ఉన్నట్లు, వీరిద్దరూ 2021 డిసెంబరులో గోవాలో కలుసుకొని అప్పటి నుంచి మంచి స్నేహితులు అయినట్లు అప్పటి నుంచి వీరు ఇద్దరు దారకొండకి చెందిన చిట్టి వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి దానిని మహేష్‌కు చెందిన కారులో చెన్నైకి ట్రాన్స్ ఫోర్ట్‌చేసి అక్కడ ఆకాష్ అనే అతనికి ఎక్కువ మంగా రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 22 కిలో గ్రాముల గంజాయిని, ఏపీ 39 ఎఫ్ఎల్ 2542 నెంబరు గల కారులను సీజ్ చేయడం జరిగింది.

ఈ కేసుల నిం దితులను పట్టుకొనుటలో అత్యంత ప్రతిభ కనప రిచిన సింగరాయకొండ సీఐఔ డి.రంగనాథ్‌ని, దర్శి సీఐ రామకోటయ్యని, ముండ్లమూరు ఎస్సై ఎల్. సంపత్‌కుమార్‌ని, టంగుటూరు ఎస్సై ఖాదర్ భాష, సిబ్బందిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు.

## వైభవంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్లు ప్రారంభం

### ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, జూన్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సతీమణి బియ్యపు వాణి వారి సహచరులు హాజరుకాగా సంప్రదాయబద్దంగా ధ్వజారోహణం నిర్వహించారు.ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వారి సహచరులు, ఆలయ ఇఓ వికె సాగర్ బాబులు మూడు రోజుల నుంచి పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, ధర్మరాజలస్వామి ఆలయ పూజారులు దయానందం పూజారి,పురుషోత్తం, సహాయకులు వేదపండితులు అర్ధగిరిహాజరు అయి పర్యవేక్షించారు.ఆలయం తరపున డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి హాజరయ్యారు.

**కన్నుల పండువగా ధ్వజారోహణం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత వేడుకగా నిర్వహించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారం రోజులుగా పర్యవేక్షించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాల గురించి వివరించారు.ఇక్కడ ఏర్పాట్లను ఆర్‌డిఓ కె.యస్.రామారావు కూడా పర్యవేక్షించారు.శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఉత్సవర్లను ఊరేగింపుగా తెచ్చారు. సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఏర్పాట్లును చిన్న ఆలయాల ఇన్‌చార్జి వెంకటస్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడాదిలో నెలరోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలను ధర్మరాజుల తిరునాళ్ళుగా ప్రచారం పొందింది. ప్రతి రోజూ ఆలయం వద్ద భారతపఠనం నిర్వహించారు. 12రోజుల పాటు భారీ ఎత్తున ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు. అలాగే గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ కలశాలను ఏర్పాటుచేశారు.



ధర్మరాజులస్వామి ఆలయంలో ధ్వజారోహణం చేస్తున్న దృశ్యం

అర్చకులు, వేదపండితుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఉభయదారులు జాలుగంటి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పాండవ జననం, ఘట్టంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య హాజరై కార్యక్రమాల్ని పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉత్సవ నిర్వాహకులు టెంపుల్ ఇన్స్పెక్టర్ ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన చీరలను ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. సుమారు మూడుగంటలపాటు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. జూలై 5 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని ఇఓ వికె సాగర్‌బాబు తెలిపారు. గతంలో కన్నా వైభవంగా ఈ ఏడాది ఉత్సవాల నిర్వహణకు ఆదేశించామని ఉత్సవ ఇన్‌చార్జిను నియమించినట్లు వివరించారు. ప్రధాన ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు.ధ్వజారోహణ పూజల్ని ఆలయ ప్రధానార్చకులు అయ్యావు స్వామినాధన్‌తో పాటు వేద పండితుడు అర్ధగిరి నిర్వహించగా ఉత్సవంలో ఎంఎల్‌ఏ సతీమణి బియ్యపుశ్రీవాణి,చింతామణి పాండు కొండూరు సునీత,కొండూరు నర సింహారాజు,లక్ష్మీపతిరెడ్డి, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎసిబికి పట్టుబడిన చెంచు ఆంజనేయులు, ఆయన నుంచి స్వాధీనం చేసుకున్న విలువైన వస్తువులు

## ఒంగోలులో ఎసిబి సోదాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో ఏసీబీ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. గుంటూరు హౌసింగ్ బోర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహి స్తున్న చెంచు ఆంజనేయులు అనే ఉద్యోగి అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్న నేపథ్యంలో టంగుటూరు, ఒంగోలు నగరంలోని భాగ్య నగర్ వాటర్ ట్యాంకు వద్ద ఉంటున్న ఆంజనేయులు నివాసంలో అక్ర మాస్తులకు సంబంధించి పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అవినీతి ఆరోపణలు, అక్రమ ఆస్తులను గుర్తించినట్లు తెలిసింది. అలాగే ఆంజనేయులకు చెందిన ఒంగోలు నివాసంతో పాటు మేదరమెట్ల, చీరాల,గుంటూరు, దైవాలరావూరులోని ఆంజనేయులకు చెందిన ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించి సోదాలు నిర్వ హిస్తున్నారు.విలువైన వస్తువులను పత్రాలనుస్వాధీనం చేసుకున్నారు. ఇతనుపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని, అవి నీతికి పాల్పడుతున్నట్లు ఏసీబీ అధికారులు వద్ద తగిన సమాచారం ఉంది.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.13/VMC/CDB/2023-24, Dt.23-06-2023
GGMP, APSHCL, Roads, Drains, Steps, water supply, RCC Repairs, HDPE Pipe Line, Community Halls, Wall, Culverts, Slabs (118 works)-Est. Amount 2254.89 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in
S/d-
For COMMISSIONER

# పవన్ కల్యాణ్‌కు వెండి పూలమాల బహూకరణ

**అమలాపురం,జూన్ 23, ప్రభాతవార్త** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు 511 వెండి పూలతో తయారు చేయించిన పూలమాలను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం బహుకరించారు.వారాహి విజయయాత్రలో బాగంగా అమలాపురం విచ్చేసిన పవన్‌కల్యాణ్‌కు సమనసకు చెందిన మామిళ్ళపల్లి దొరబాబు వెండిపూలతో దండను తయారు చేయించి గ్రామదేవత పోలేరమ్మ తల్లి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు.పవన్‌కల్యాణ్ చేపట్టిన వారాహియాత్ర విజయవంతం కావాలని,జనసేన లక్ష్యం నెరవేరాలని,రాష్ట్ర శ్రేయస్సు,యువత భవిష్యత్‌ను కోరుతున్న తమ అభిమాననేత పవన్‌కు సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ దండ రూపొందిచినట్లు దొరబాబు తెలిపారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అధ్యాపకులకు పెరిగిన వేతనాలు : మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** ద్రావిడ విశ్వవిద్యాలయం అకడెమిక్ కన్సలటెంట్స్( ఒప్పంద అధ్యాపకుల)కు జీవో నెంబరు 110 అమలు చేయడం ద్వార వేతనాలను పెంచి ఇవ్వాలని ఆ వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాలరెడ్డిని ఆదేశించినట్లు రాష్ట్ర ఇంధన,అటవీ,పర్యావరణశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.ఈ విషయంలో కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో ఒప్పంద అధ్యాపకులు జీవో 110ని అమలు చేయడం లేదని,అందుకు అనుగుణంగా వేతనాలు రావడం లేదని తమ దృష్టికి తీసుకుని జరిగిందన్నారు.విశ వ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకు వేతనాలు పెంచమన 2022 జూలై 6న రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబరు 110 విడుదల చేసిందన్నారు.ద్రావిడ విశ్వవిద్యాలయం 88వ పాలక మండలి సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన జీవో 110 అమలు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.ఈ నిర్ణయం ప్రకారం విశ్వవిద్యాలయం ఆగస్టు 25,2002న కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ నివేదికను 2022 సెప్టెంబరు 2022న సమర్పించింది.

2023 ద్రావిడ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ అధికారులకు జీవో 110పై ఏర్పాటు చేసిన కమిటీ అమలు చేయాలని అధ్యాపకులు కోరారన్నారు.

అన్ని విశ్వవిద్యాలయాల్లో మాదిరి ద్రావిడ విశ్వవిద్యాలయంలోను కాంట్రాక్ట్ అధ్యాపకులుకు వేతనాలు రూ.3500 నుండి రూ.5700లకు వరకు ఇవ్వాలని ఆదేశించినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలపారు.

# తిరుపతి ఐఐటిలో నేడు ఓపెన్ హౌస్

## - జెఇఇ విద్యార్థులతో ముఖాముఖి

**ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్)జూన్ 23 ప్రభాతవార్త :** ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటిలో నేడు ' ఓపెన్‌హౌస్'కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని హంగులతో విద్యానైపుణ్యాలతో దిన దినాభివృద్ధి చెందుతున్న ఐఐటి చక్కగా రూపుదిద్దుకుంటుంది. విద్యాప్రమాణాలతో పాటు మౌళిక సదుపాయాలు, ప్రశాంత వాతావరణం,చక్కటి లాబ్‌లు,గ్రంధాలయాలతో రూపకల్పన చేసారు.ఇప్పటికే ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు.ఈ నేపథ్యంలో ఇటీవల జెఇఇ అడ్వాన్సు ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం జెఇఇ అడ్వాన్సులో విజయం సాధించిన విద్యార్థులకు'ఓపెన్ హౌస్' కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.గురువారం సాయంత్రానికి అందిన సమాచారం మేరకు రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు 100 మంది వారితో పాటు తల్లిదండ్రులు వస్తామని రిజిస్టర్ చేసుకున్నట్లు సమాచారం. అంతేకాక రిజిస్టర్ చేసుకోకుండా మరో వంద మంది రావచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక్కడకు వచ్చే విద్యార్థులకు ఐఐటి అందిస్తున్న సదుపాయాలు, విద్యాప్రమాణాల గురించి వివరిస్తారు. అంతేకాక ఇక్కడ హాస్టల్ సదుపాయాలు గురించి వివరిస్తారు. ఉదయం 10గంటలకు డైరెక్టర్,డీన్స్,హెచ్‌ఓడిలు,ఇక్కడి సీనియర్ విద్యార్థులతో ఇంటిరాక్టు ఏర్పాటు చేసారు.11.30గంటలకు క్యాంపస్ టూర్ ఉంటుందని పేర్కొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు జగన్ ప్రభుత్వానికి ప్రతికూలమే

## - రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల ఉద్బోధ

**జగ్గయ్యపేట, జూన్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అధికారం వచ్చిన నాటి నుండి విద్యుత్ ఛార్జీలను దారుణంగా పెంచిందని, ఇందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని బిల్డింగ్ వర్కర్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, స్థానిక నాయకులు జూనెబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ, ఎం రమేష్‌బాబు, నీలకంఠ శివప్రసాదు తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తపర్చారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు ప్రతికూలంగా వున్నాయని, రాబోవు ఎన్నికల్లో వీరికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తూ, నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్-డీజిల్ ధరలు తగ్గాలంటే రాబోవు ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించటమే లక్ష్యమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్‌లో శుక్రవారం రాష్ట్ర భవిష్యత్తు టిడిపితోనే గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశకిత పథకంతో మహిళలకు భరోసా కలుగుతుందని, వారి జీవితాలు పొగబారిపోకుండా, దీపం పథకం ద్వారా గతంలోనే చ ంద్రబాబు మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ సిలెండర్లు అందించారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రూ.250 వున్న గ్యాస్ సిలెండర్ నేడు రూ.1,250లకు పెరిగిందన్నారు. 18 ఏండ్ల నుండి 59 ఏండ్ల వయసుగల ప్రతి మహిళకు, ఒక ఇంటిలో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి కూడా నెలకు రూ.1,500ల వంతున ఆర్థిక సాయం చెయ్యాలని చంద్రబాబు నిర్ణయించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ద్వారానే రాష్ట్రంలో కుప్పకూలిన వ్యవస్థలన్నీ తిరిగి పునర్జీవం చెందుతాయని, రాష్ట్ర భవిష్యత్తుకోసం తెలుగుదేశం అధికారంలోకి రావటం అనివార్యమని అన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టిడిపి మహానాడు వేదికగా అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన తొలి విడత మ్యానిఫెస్టో గురించి ఆయన ప్రచారం చేశారు. ఈమ్యానిఫెస్టో నూతన ఉరవడిని సృష్టిస్తోందని, పూర్ టూ రిచ్‌లో భాగంగా ఆరు సంక్షేమ పథకాల ద్వారా పేదలను ఆదుకోవటం జరుగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో జగన్మోహనరెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటం తథ్యమన్నారు. కాగా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, కౌన్సిలర్లు మేకా వెంకటేశ్వర్లు, ఎం రాధాకృష్ణ, వేదులాపురి అలేఖ్య, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, కంచేటి గీతారాణి, సామినేని మనోహర్, ఎన్ వెంకట్, ఇ నరసింహారావు, వేదులాపురి సైదా, మొగిలి శ్రీను, గెల్లా వైకుంఠరావు, కె నాగేశ్వరరావు, కె అనిల్, ఎం కోటేశ్వరరావు, పున్నా ఉపేంద్ర, చిలుకూరి కార్తీక్, విజయలక్ష్మి, ఒర్సు పెద్ద వీరన్న, జాఫర్, శివ, కోటి, మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, జాన్‌బాసా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

## తల్లికి అనారోగ్యమే కారణమా?

**పెనుబల్లి, జూన్ 23, ప్రభాతవార్త:**

తల్లి అనారోగ్యం ఆ కుటుంబానికి శాపంగా మారింది. అనారోగ్యానికి గురైన భార్యకు ఏమవుతుందో అని భర్త, కూతురు ముగ్గురు కలిసి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం ఆత్మహత్యా సంఘటనకు దగ్గరలోని పొలాల తాలూకు రైతులు గుర్తించి గ్రామస్థులకు తెలియజేయడంలో ఈ విషయం తెలిసింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు (40), భార్య పోట్రు సుహాసిని (35), కూతురు పోట్రు అమృత (16)లు కలిసి గ్రామంలోని మామిడితోటలో ఒకే చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు వెంకట కృష్ణారావు భార్య సుహాసినికి కొంతకాలంగా అనారోగ్యంగా ఉండటంతో మందులు వాడు తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం ఉదయం భార్య, కూతురితో కలిసి కృష్ణా జిల్లా, తిరువూరు వెళ్లారని, పొద్దుపోయేంత వరకు రాకపోవడంతో కుమారుడు కార్తీక్ తిరువూరు వెళ్లి వచ్చారని తెలిపారు. రాత్రి మొత్తం ఇంటికి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఉదయం గ్రామస్థులు గాలింపు చేపట్టగా ఈ నేపథ్యంలో గ్రామ శివారున గల మామిడితోటలో ఉరేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మృతులు తిరువూరు వెళ్ళి తమ వెంట పీటలు, తాళ్లు, కూల్‌డ్రింక్స్‌తో సహా తీసుకువచ్చి బలవనర్మణానికి పాల్పడ్డారు. కుమారుడు కార్తీక్ బెంగళూరులో బీటెక్ పూర్తయింది. తల్లి సుహాసిని అనారోగ్యానికి గురవ్వడం మూలంగానే ఈ ఘాతుకానికి పాల్పడిఉంటారని, ఎటువంటి ఆర్థిక సమస్యలు కాని, కుటుంబ కలహాలు కాని లేవని గ్రామస్థులు తెలిపారు. ఘటనా స్థలాన్ని వియం. బంజర్ రూరల్ సిఐ హనూక్, ఎస్‌ఐ సూరజ్‌లు సందర్శించి మృతదేహాలను పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలను తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

# ప్రతి కుటుంబానికి లబ్ది : ఎమ్మెల్యే కాసు

**గురజాల, జూన్ 23 ప్రభాతవార్తః** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జనార్ధనపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీని గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



# వైసీపీ రంగుల పిచ్చికి పరాకాష్ట

**మాచర్ల, జూన్ 23 ప్రభాతవార్తః** భారత జాతీయ రహదారుల అథారిటీ, ఆర్‌అండ్‌బి శాఖ నిబంధనల ప్రకారం రోడ్లు, డివైడర్లు, రైలింగ్‌లపై పసుపు, నలుపు రంగులను మాత్రమే ఉంచాలి. ఎందుకంటే రాత్రి పూట ప్రయాన సమయంలో వాహనదారులకు రహదారుల మార్జిన్‌పై అవగాహన ఉంటుంది. కానీ మాచర్ల నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల రైలింగ్‌కు ఉన్న పసుపురంగును తొలగించి కేవలం నలుపురంగును పూయడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ రంగును పోలి ఉందనే అక్కసుతోనే వైసీపీ నాయకులు కాంట్రాక్టర్‌తో కలిసి బలవంతంగా ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడుతున్నారని విమర్శిస్తున్నారు. వైసీపీ నాయకులకు ఉన్న రంగుల పిచ్చితో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడుతున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించాలి

**గురజాల, జూన్ 23 ప్రభాతవార్తః** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంటర్ బోర్డు వారే ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు గనిరాజు డిమాండ్ చేశారు. పట్టణంలోని కామ్రేడ్ నందనం వెంకట్రావు కాలనీలో శుక్రవారం జరిగిన పీడీఎస్‌యూ డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించడంలో చూపడం లేదన్నారు. మార్కెట్లో పుస్తకాలను కొనుగోలు చేయాలంటే రూ. 5వేల దాకా ఖర్చవుతుందన్నారు. ఇంటర్ విద్యా మండలికి సంబంధించిన రూ. 200 కోట్లను నాడు, నేడు పథకానికి ప్రభుత్వం మళ్లించిందన్నారు. కార్పొరేట్, ప్రైవేటు కళాశాలల్లో పాఠ్య, నోట్ పుస్తకాల అమ్మకాలతో దోపిడి చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం విద్యా సంస్థలను దెబ్బతీసేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ఇటువంటి చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో సంపత్‌కుమార్, శివ, శ్యాంకుమార్, మహ్మద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సాయం పొందని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చండి

## తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్తః** ప్రభుత్వం నుంచి సాయం పొందని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేలా గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు చొరవ చూపాలని తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం పార్టీలకు అతీతంగా అందరికీ అందించాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వారన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బంది వీఆర్వోలతో సమావేశమయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకం ప్రారంభోత్సవాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష పథకం అమలుకు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది యాప్ ద్వారా ఎవరెవరు ఏ పథకం ద్వారా లబ్ధి పొందారు.. లబ్ధిపొందని వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలన్నారు. జూలై 1వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో కూడా జగనన్న సురక్ష పథకం గ్రామ సభలు జరుగుతాయన్నారు. వారంలో మూడు రోజులు గ్రామ సభలు నిర్వహించి మండలస్థాయి అధికారులు పాల్గొంటారని, గ్రామంలో ఉండే సమస్యలు కూడా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, డీటీ సుధాస్రవంతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, హౌసింగ్ ఏఈ జయరావు, ఏపీఎం ఆశీర్వాదం, ఏపీవో ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



# జగనన్న సురక్ష పథకం గ్రామ సభలు విజయవంతం చేయాలి

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్తః** జగనన్న సురక్ష పథకం గ్రామ సభలు విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. జూలై 1వ తేదీన చినగార్లపాడు, 3న గాదెవారిపల్లె, 5న చినకొదమగుండ్ల, 7న పెదకొదమగుండ్ల, 10న చింతపల్లి, 12న పేటసన్నిగండ్ల, 14న మిర్యాల, 17న ఒప్పిచర్ల-1, 19న ఒప్పిచర్ల-2, 21న నరమాలపాడు, 24న కారంపూడి-1, 26న కారంపూడి-2లో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని జగనన్న సురక్ష పథకం అమలుకు కృషి చేయాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్తః**

కారంపూడి 33కేవీ, గాదెవారిపల్లె సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ ఫీడర్ల పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కోటేశ్వరరావు కోరారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలి

**కారంపూడి, జూన్ 23 ప్రభాతవార్తః**

ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ నేతలు కోరారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27వ తేదీన చంద్రబాబునాయుడు బస్సు యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారని, దీన్ని పురస్కరించుకొని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యాన అదే రోజున మండలంలోని పేటసన్నిగండ్లలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుంచి బస్సు యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల ఇన్‌చార్జిలు, శాసనసభ్యుడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఇన్‌చార్జిలు పాల్గొంటారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చంద్రబాబునాయుడు మేనిఫేస్టోలో పేర్కొన్న పథకాలను ప్రజల్లో చేరవేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. 20 లక్షల మంది ఉద్యోగ అవకాశాలు, 18 నుంచి 59 సంవత్సరాల ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇచ్చేలా తదితర పథకాలతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, చావా వీరాంజినేయులు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, కాసుల శంకర్, బొంకూరి పవన్, నాగిరెడ్డి, కాటంరెడ్డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలని సీపీఎం నేతల నిరసన

**తుళ్లూరు, జూన్23, ప్రభాతవార్తః** రాజధాని అమరావతి అసైన్డ్ రైతులకు కౌలు నగదు జమ చేయాలని సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి యం.రవి అన్నారు. శుక్రవారం తుళ్లూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సీపీఎం నేతలు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని డివిజన్ కార్యదర్శి యం.రవి మాట్లాడుతూ అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించాలని సీఆర్‌డీఏ అధికారులను అడిగినప్పుడల్లా 10 రోజుల్లో చెల్లిస్తామని చెబుతున్నారే తప్ప ఇప్పటి వరకు సమస్య పరిష్కారం అవలేదన్నారు.

# 'మణిపూర్‌లో శాంతిస్థాపనకు అన్నిపార్టీలు చొరవచూపాలి'

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** ఎంతో కీలకమైన ఈశాన్య ప్రాంతంలో అశాంతి దేశసమైక్యత సమగ్రతలకు ముప్పుగా మారకముందే మణిపూర్ సమస్యకు ఒక పరిష్కారం కనుకొని అక్కడ శాంతిస్థాపనకు అన్ని పార్టీలు చొరవచూపాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో మణిపూర్ మంటలకు పరిష్కారం ఎలా? అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ నెలన్నరగా మణిపూర్ మండుతూనే ఉందని,తీవ్రత తగ్గినప్పటికీ హింసాత్మక ఘనటలు పూర్తిగా ఆగిపోలేదన్నారు.ఇప్పటివరకు 120మంది ప్రాణాలు కోల్పోగా 45వేలమంది సహాయ శిబిరాల్లో జీవించాల్సి న పరిస్థితి ఏర్పాడిందన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ స్.రవిబాబు,విశ్రాంత అధికారి శ్రీరామ్మూర్తి,కోటేశ్వరరావు,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

# ఐసీఐసీఐ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

**గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త :**

తెనాలి నగరంలోని చెంచుపేటలో ఐసిఐసిఐ బ్యాంకు నూతన శాఖను ఏర్పాటుచేసింది.నగరంలో బ్యాంక్‌కు ఇది రెండవ శాఖ ఖాతాదారులకు నగదు డిపాజిట్,ఉపసంహరణ సేవలను అందించడానికి బ్రాంచ్ ఏటిఎం కమ్ క్యాష్ రీసైక్లర్ మెషిన్‌ను కలిగి ఉంది.ఇది 24గంటలు అందుబాటులో ఉంటుంది.కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సుబ్రహ్మణ్యం ఈ శాఖను ప్రారంభించారు.ఈ బ్రాంచ్ పూర్తిస్థాయి ఖాతాలు,డిపాజిట్లు,సేవింగ్స్,కరెంట్ ఖాతాలు,వాణిజ్యం,ఫారెక్స్ సేవలు,ఫిక్స్‌డ్,రికరింగ్ డిపాజిట్లు,సేవలతో సహాసమగ్ర శ్రేణి ని అందిస్తుంది.ఈ బ్రాంచ్ ఎన్నారై కస్టమర్లకు బ్యాంకింగ్ సేవలను కూడా అందిస్తుంది.

# గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

## --జిల్లా ఉప రవాణా కమీషనర్ ఎస్‌కె కరీం

**గుంటూరు క్రైమ్, జూన్ 23, ప్రభాతవార్త :** బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఉప రవాణా కమీషనర్ ఎస్‌కె కరీం హెచ్చరించారు.శుక్రవారో ఆర్ ్టఏ కార్యాలయంలో లారీ అసోసియేషన్ నాయకులతో డిటిసి సమావేశం నిర్వహించారు.ఈనెల 29న తేది జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పాలిచ్చే గేదెలు,ఇతర నిషిద్ధ పశువులను అధికసంఖ్యలో వాహనాల్లో తరలించి గోవధకు పాల ్పడే వారిపై టీమ్‌ల ద్వారా తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.వాహనాల్లో పశువులను తరలించేవారు ఏపిఎంవి యాక్ట్ 253రూల్ ప్రకారం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకొని మాత్రమే తరలించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సమావేశంలో ఇన్‌చార్జ్ ఆర్టీవో ఎస్ గోపాల్ పాల్గొన్నారు.



# 25న 'అవగాహన' లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం దంత సమస్యలు,ఫిజియోథెరఫీలపై అవగాహన సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ ్యసభలో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ టి.హర్షవర్ధన్‌రెడ్డి,సీనియర్ ఫిజియోథెరఫిస్టు డాక్టర్ ఎం.లావణ్యలు ప్రధనవక్తలుగా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ సభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# 'దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి'

**గుంటూరు విద్య, జూన్ 23, ప్రభాతవార్త :** నగరంలోని సుప్రసిద్ధ షాహి జామియా మస్జీద్ (పెద్దమసీదు)ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వక్ ్ఫబోర్డు జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని ఆయన్ను కలసి వినతిపత్రం అందించారు.ఏప్రిల్ నెల 16వ తేదిన 6గురు వ్యకు_లు తనపై దాడి చేశారని,దాడి చేసిన వ్యక్తులపై ఇప్పటివరకు పోలీస్ అధికారులు నామమాత్రపు కేసులు నమోదుచేసి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదుచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ కమీషన్ చైర్మన్ ఇగ్భాల్ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి ఆ ప్రాంతపు అధికారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని త్వరలో దాడిచేసిన వారిపై,వారిని ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు



# 'సమర్థ ప్రతిపక్షం భారతావనికి ఇప్పుడు చారిత్రక అవసరం'

**గుంటూరు కల్చరల్, జూన్ 23, ప్రభాతవార్త :** బలమైన,విశ్వసనీయమైన ప్రతిపక్షమంటూ ఏదీలేని దేశాన్ని ప్రజాస్వామ్యరాజ్యంగా భావించలేమని ప్రభుత్వ పోకడల్లో నిరంకుశత్వాన్ని నివారించాలంటే గట్టి విపక్ష మొకటి ఉండితీరాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ తప్పొప్పులను సకాలంలో ఎత్తి చూపించే సమర్థ ప్రతిపక్షం భారతావనికి ఇప్పుడు చారిత్రక అవసరమని పేర్కొన్నారు. .కాంగ్రెస్,వామపక్షాలు,ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తేవాలనే ప్రయత్నాలు సఫలీకృతం కావాలని అన్ని ప్రతిపక్షాలు భాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# ఏఎన్‌యు ఉద్యోగమేళాకు 7200మంది హాజరు

## - ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహం చెందొద్దు- ఏటా జాబ్‌మేళా నిర్వహిస్తాం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్23, ప్రభాతవార్త:** ఏఎన్‌యు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు 7200మంది హాజరయ్యారని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. గురు, శుక్రవారాల్లో జరిగిన జాబ్‌మేళాకు అనూహ్యస్పందన లభించిందన్నారు. జాబ్‌మేళాలో పాల్గొన్న వారిలో ఎవరైన ఉద్యోగాలు పొందలేకపోతే నిరాశచెందవద్దన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రతీ ఫిబ్రవరి-మార్చి నెలల్లో జాబ్‌మేళాను నిర్వహించిన వర్సిటీ విద్యార్థులతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగుల్లో అత్మనూన్యత భావం ఉండకూడదన్నారు. ఆంగ్లభాషపై పట్టు సాధించి ఉద్యోగాలు పొందాలన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో రాణించాలంటే ప్రధాన భాషలపై పట్టు సాధించాలన్నారు. వర్సిటీ విద్యార్థులు అన్నిరకాల శిక్షణలు ఇచ్చి రానున్న రోజుల్లో ఉద్యోగాలు పొందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వర్సిటీలో జాబ్‌మేళా నిర్వహణ విజయవంతంగా జరిగిందన్నారు. ప్లేస్‌మెంట్ నుండి గతంలో విభాగాల వారీగా ఇంటర్వ్యూలు జరిగేవని, వీసి రాజశేఖర్ ఆదేశాలతో మెగాజాబ్ మేళా నిర్వహించామని, ఇదే సాంప్రదాయం ప్రతీ ఏడాది కొనసాగిస్తామన్నారు. జాబ్‌మేళాకు భాగస్వామ్యం వహించిన చైన్నైకి చెందిన సిసిఐ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్ బాబు మాట్లాడుతూ వర్సిటీతో కలిసి జాబ్‌మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ఉద్యోగ నియామకపత్రాలను వీసి రాజశేఖర్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి తదితరులు పాల్గొన్నారు.





శుక్రవారం పాట్నాలో విపక్ష సమావేశానికి హాజరైన రాహుల్‌ను ఆహ్వానిస్తున్న నితీష్ కుమార్

# 17 విపక్షాల ఉమ్మడి పోటీ

≫యించినట్లు నితీష్ వెల్లడించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ తదుపరి కూటమి సమావేశం వచ్చేనెలలో హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. ముందుకు పోయేందుకు వీలుగా ఒక సమిష్టి సమైక్య అజెండాను రూపొందించే వచ్చే సమావేశంలో చర్చిస్తామని మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. ప్రతిరాష్ట్రానికి వేరువేరు ప్రణాళికలతో ముందుకువెళుతునామని, దీనివల్ల కేంద్రంలో బీజేపీని గద్దెదించడం సులువవుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ మామధ్య అభిప్రాయభేదాలున్నప్పటికీ కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, కొన్ని సడలింపులతోపాటు మా సిద్ధాంతాలను విస్మరించని విధానంలోనే ముందుకుపోతున్నట్లు తెలిపారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ పాట్నాలో చేపట్టిన మొదటి సమావేశం ఏదైనా సరే జాతీయ స్థాయి ఉద్యమాలకు పునాదులు వేసిందని మేమంతా సమిష్టి కృషితో బీజేపీకి వ్యతిరేకంగాపోరాడేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు సమైక్యంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకనారని తెలిపారు. ప్రజల మద్దతుతోనే తాము బీజేపీ ఆర్ఎస్ఎస్‌లతో పోరాటానికి తెగించినట్లు తెలిపారు. దేశ సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ప్రధానిమోదీ అమెరికాలో మందిగంధం పంపిణీచేస్తున్నారని ఇపుడు నేను ఆరోగ్యంగా ఉన్నానని,మోదీపై పోరాటానికి సిద్ధమేనన్నారు.

**ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలి: ఆప్ కేజ్రీవాల్**

ఢిల్లీప్రభుత్వంలోని పాలనా వ్యవస్థపై అధికారుల బదిలీలు, మార్పులకుసుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై పోరాటానికి కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేయాలని ముఖ్యమంత్రి కేజ్రీవాల్; పంజాబ్ సీఎం భగవంతమాన్‌లు స్పష్టంచేసారు. భవిష్యత్తులో ఐక్యకూటమి నిర్వహించే సమావేశాలకు ఆమ్ ఆద్మీపార్టీ హాజరుకాబోదని కాంగ్రెస్ వైఖరి స్పష్టంచేసేంతవరకూ తాము కూటమికి దూరంగానే ఉంటామని చెప్పారు. కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌ను బ్లాక్ ఆర్డినెన్స్‌గా నిర్ణయించి రాజ్యసభలోని 31 మంది ఎంపీలు తమకు మద్దతిస్తే తప్ప తాము కూటమి సమావేశాల్లో పాల్గొనలేమని అన్నారు. మోదీ ప్రభుత్వంతో వెళుతుందా లేక ఢిల్లీ ప్రజలతోనా అన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవాలని అన్నారు. కాగా శుక్రవారం నాటి సమావేశంలో ఎక్కువమంది నాయకులు ఆర్డినెన్స్ ను తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేసారు. కాంగ్రెస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని, కాంగ్రెస్ ఈ బిల్లుపై ఓటింగ్‌పై స్పష్టత ఇవ్వకపోతే ప్రజాస్వామ్యంపైనే మరింత దాడి జరుగుతుందని ఇద్దరు సిఎంలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ ఇలాంటి అంశాలప్రస్తావనకు ఈ సమావేశం వేదిక కాదని, పార్లమెంటు సమావేశాల సమయంలోనే ఈబిల్లుపై చర్చిస్తామని స్పష్టంచేసారు. మద్దతివ్వాలా వద్దా అన్నది బయట నిర్ణయించకూడదని, పార్లమెంటులోనే నిర్ణయించాలన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని పార్టీలు కూడా ఏఏ అంశాలు లేవనెత్తాలని, సమిష్టిగా ఎదుర్కొనాలని నిర్ణయిస్తాయని ఖర్గే పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశాల్లో పార్టీ నేతల ప్రస్తావిస్తారన్న అంశం వారికికూడా తెలుసని అన్నారు.

# జగనన్న సురక్ష

≫మాట్లాడారు. ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలకు అర్హులందరికి అందజేస్తున్నాం. వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు. అర్హత ఉండి కూడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూరుస్తామన్నారు. 'నవరత్నాలు' ద్వారా రూ.2.16 కోట్లు మందికి లబ్ధి అందించామన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా బటన్ నొక్కి అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసామన్నారు. పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో నెల రోజులపాటు 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమానికి కొనసాగింపుగా జగనన్న సురక్ష జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయంలోను క్యాంప్ నిర్వహించే విధంగా ఏర్పాటు చేసామన్నారు. దీని కోసం 1902 హెల్ప్‌డెస్క్ కూడా ఏర్పాటు చేసామన్నారు. సమస్యలేమైనా ఉంటే ఈ నెంబర్‌కు డయల్ చెయవచ్చునన్నారు. జులై 1వ తేది నుంచి ఈ క్యాంపులు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమాన్ని వివరిస్తారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు(కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్స్ (భూకొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతిపౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు. ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు. రాష్ట్రంలోని 1.6కోట్ల కుటుంబాల వద్దకే అధికారులు వెళ్లనున్నారు. ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహిస్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ముందుగా గుర్తించబడిన పత్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100 శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటికి సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, 1.6కోట్లు కుటుంబాలను కలువనున్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు. 75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్‌ఏలు వాటిని సందర్శిస్తారన్నారు. అన్ని క్యాంపుల్లో కూడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజు వారి సమీక్షలు చేస్తారన్నారు. ఇందుకోసం ఒక రోజు సీఎంవో, చీఫ్ సెక్రటరీ మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, పురపాలకశాఖా మంత్రి ఆది మూలపు సురేష్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూశాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్ సమక్షంలో ఇటీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద దృశ్యం

# ప్రపంచ స్థాయిలో పాఠశాల విద్యార్థులు

≫ అందుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగం మారబోతుందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతిభను కన్బర్చిన 22,710మంది విద్యార్థులను సత్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పెత్తందార్ల చేతిలో బందీ అయిన విద్యా వ్యవస్థలో ప్రస్తుతం తమ ప్రభుత్వం మంచి మార్పులు తెచ్చిందన్నారు. రూ.లక్షల్లో విద్యార్థులనుంచి డబ్బులు గుంజే కార్పొరేట్ పాఠశాలల కన్నామిన్నగా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించిందన్నారు. ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చి, డిజిటల విద్యను ప్రవేశపెట్టి మెరుగైన విద్యనందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్,ఒక ఇంజినీర్, ఒక కలెక్టర్, ఒకసైంటిస్ట్, ఒక ఎంటర్‌ప్రైన్యూర్, ఒక లీడరు వంటి ఆణిముత్యాలు రావాలన్న తపన, తాపత్రయంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో బైజూస్ సంస్థతోచేసుకున్న ఒప్పందం ద్వారా కరిక్యులమ్‌లో బైజూస్ కంటెంట్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ అలాన్ డామస్ మాట్లాడుతూ ఏపీలో విద్యారంగ స్వరూపాన్ని మార్చే కార్యక్రమం ఇదన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో నైపుణ్యాల వృద్ధికి ఈటీఎస్ 75 ఏళ్ళుగా పని చేస్తోందన్నారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్,సర్వశిక్షాభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టరష్ నిధి మీనా, ఎస్సీ ఈఆర్‌టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# ప్రభుత్వం మారాలి

≫నాయకుడిగా ఉంటే అందరూ బాధ్యతగా పనిచేస్తారన్నారు. కోనసీమలో నూతనంగా ఏర్పడిన జిల్లాకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించక పోవడంతో ఎంతో మంది యువత భవిష్యత్ నాశనమయ్యిందన్నారు. యువతులు,మహిళలను హత్యలు, మానభంగాలు చేసేవారిని ఉదాశీనంగా వదిలిపెట్టి కోనసీమలో జరిగిన అల్లర్లలో పాల్గొన్నారని సుమారు 250 మంది యువకులపై అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. అల్లర్లు,అరాచకం చేసినట్లు నిరూపితమైతే తప్పకుండా శిక్షించాలని,అక్రమంగా యువకులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం గంజాయిని ప్రోత్సాహిస్తుందని,గంజాయికి గేట్‌వేగా' కాకినాడ' విరాజిల్లుతోందని అరోపించారు. అధికార పక్షం అండగా లేకుంటే గంజాయి వ్యాపారం జరగదన్నారు. గంజాయిని అరికట్టే బాధ్యతను తీసుకున్న నిజాయితీ కలిగిన పోలీస్ అధికారులను బదిలీల బాట పట్టించారన్నారు. దళితులకు మేనమామగా చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దళితులకు చెందిన ఎన్నో పథకాలను ఎందుకు రద్దు చేసారని ప్రశ్నించారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విదేశీ విద్యగా ఉన్న పేరులో అంబేద్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీ విద్యగా పేరు పెట్టుకున్నారన్నారు. అంబేద్కర్ కంటే గొప్పవాడివా నువ్వు ..అంటూ సీఎంను ప్రశ్నించారు. రాష్ట్రంలో కుల వివక్ష కంటే మహిళా వివక్షే అధికంగా ఉందని,యువతులు,మహిళలకు ప్రాణ,మాన రక్షణలేకుండా పోయిందన్నారు. దశల వారీగా మద్యపానంను నిషేదిస్తానని,సొంత బ్రాండ్‌లతో నాసిరకం మద్యంను అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఎద్దేవా చేసారు. కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్‌ను చాలెంజ్‌గా తీసుకుంటానని,ఒక్కసారి జనసేన పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేస్తానని ఉద్యోగులను నిలువునా మోసం చేసారన్నారు. సీపీఎస్ రద్దుకు జనసేన కృషి చేస్తుందన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండించే అన్నదాతలను కన్నీళ్ళు పెట్టిస్తున్నారని,రైతు బరోసా కేంద్రాలను రైతులకు భద్రత కల్పించే కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని పవన్‌కల్యాణ్ తెలిపారు. యువత అలోచించి ఓటు వేయాలని కోరారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:23/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 745243
2nd Prize Rs.7000/- 61474
3rd Prize Rs.3500/-
23794 29476 47498 49533 61268
68720 72328 77826 79915 80286
4th Prize Rs.200/-
0932 1131 1174 1767 2479 3942 4143
6064 7817 9299
5th Prize Rs.100/-
1056 1203 5590 6470 7913 8110 8292
8399 8716 8853
6th Prize Rs.50/-
0293 1206 2563 4796 6015 7208 9180
0360 1243 2757 4888 6033 7267 9499
0482 1330 2920 5002 6109 7614 9535
0500 1336 2932 5026 6151 7683 9733
0571 1399 2970 5044 6180 8059 9763
0604 1454 3099 5073 6293 8089 9796
0648 1506 3935 5148 6370 8141 9819
0660 1691 4153 5406 6378 8168 9889
0668 1975 4189 5456 6446 8261 9953
0816 2020 4414 5481 6473 8301 9997
0843 2022 4520 5594 6895 8375
0921 2027 4534 5651 6984 8537
0941 2358 4565 5689 7035 8653
1106 2386 4587 5981 7041 8677
1114 2431 4726 5997 7148 8765

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 531729
2nd Prize Rs.7000/- 25993
3rd Prize Rs.3500/-
12213 17094 29417 30151 37457
57130 69478 75293 88046 99166
4th Prize Rs.200/-
2110 2591 3348 4124 4172 4181 6936
8201 8308 9420
5th Prize Rs.100/-
0015 0669 0860 2562 4082 5314 5849
6547 7851 8481
6th Prize Rs.50/-
0005 1493 3578 4785 5975 7330 8601
0086 1540 3806 4805 6024 7444 8650
0221 2283 3892 4906 6129 7520 8761
0298 2288 3903 4970 6236 7681 9014
0305 2311 3981 5008 6323 7820 9100
0390 2741 3983 5041 6362 7843 9231
0453 2747 3992 5315 6774 7869 9235
0641 2773 4148 5417 6818 7921 9260
0846 2919 4209 5438 6901 8116 9927
0894 2933 4230 5579 6925 8176 9934
1129 3001 4448 5637 7060 8328
1206 3026 4539 5657 7065 8382
1336 3227 4601 5697 7162 8450
1337 3437 4614 5737 7167 8477
1389 3517 4668 5901 7291 8551

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:23/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 455497
2nd Prize Rs.7000/- 91669
3rd Prize Rs.3500/-
08393 27092 39887 48669 67632
73781 79537 80317 86845 99578
4th Prize Rs.200/-
1536 2992 3097 3529 3600 5007 5310
6730 6734 7187
5th Prize Rs.100/-
0770 2442 2813 3953 3988 4822 5014
5186 5927 9224
6th Prize Rs.50/-
0201 2128 3932 4981 6499 7591 8734
0293 2147 4019 5147 6546 7615 8757
0747 2225 4072 5485 6781 7697 8977
0902 2248 4132 5531 6810 7716 9241
1024 2648 4185 5637 6867 7804 9371
1126 2775 4328 5742 6875 7837 9396
1262 2847 4339 5833 6889 7838 9492
1399 2874 4383 6021 6935 7865 9592
1401 2963 4390 6208 7007 7946 9652
1705 3231 4465 6244 7111 8289 9960
1869 3478 4506 6320 7168 8464
1883 3557 4540 6369 7344 8554
1953 3662 4566 6382 7430 8660
2017 3742 4880 6397 7501 8688
2127 3913 4890 6418 7583 8724

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 689861
2nd Prize Rs.7000/- 27340
3rd Prize Rs.3500/-
03878 04331 05472 17604 49080
51607 69284 79961 81519 88570
4th Prize Rs.200/-
0162 0325 1656 1837 3302 4875 6419
7105 8636 9142
5th Prize Rs.100/-
0031 0744 1124 1776 2566 5865 7121
9028 9202 9756
6th Prize Rs.50/-
0038 1629 3340 4848 6951 7961 9226
0101 1658 3492 4985 7004 8196 9227
0329 1702 3590 5297 7040 8360 9257
0354 1792 3663 5324 7250 8424 9269
0572 1926 3707 5486 7304 8452 9323
0585 2176 3730 5569 7306 8477 9655
0653 2225 3828 5843 7374 8543 9672
0757 2550 3979 6038 7394 8568 9716
0828 2743 4069 6058 7508 8582 9788
1247 2856 4159 6364 7513 8695 9804
1360 2973 4288 6456 7543 8870
1442 3138 4460 6493 7657 8934
1490 3182 4659 6526 7842 9058
1496 3267 4675 6669 7851 9113
1510 3300 4733 6823 7861 9192

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:23/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 327358
2nd Prize Rs.7000/- 76478
3rd Prize Rs.3500/-
32042 38591 50425 51337 58477
70646 73747 75831 97727 97817
4th Prize Rs.200/-
0010 0516 1124 1927 1941 3014 3554
3733 4487 9639
5th Prize Rs.100/-
1480 1685 1930 2110 2389 2598 6877
6931 8627 9463
6th Prize Rs.50/-
0006 1405 3135 4480 5963 7499 9319
0033 1472 3388 4718 6031 7511 9433
0133 1486 3400 4765 6055 7536 9445
0504 1629 3414 4858 6248 7637 9561
0513 1735 3567 4934 6563 7685 9682
0616 1908 3586 5025 6709 7708 9711
0934 1915 3629 5079 6741 7838 9885
0935 1926 4037 5196 6905 7880 9906
1032 2123 4131 5411 6990 7979 9936
1147 2261 4190 5634 7095 8340 9951
1237 2270 4223 5643 7215 8758
1310 2643 4277 5736 7278 8761
1322 2691 4346 5854 7312 9034
1351 2931 4379 5890 7339 9085
1356 2933 4393 5930 7373 9288

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 175150
2nd Prize Rs.7000/- 39056
3rd Prize Rs.3500/-
06966 29169 31190 33038 36817
36980 50699 51575 57781 77643
4th Prize Rs.200/-
0931 2476 2645 3571 3947 4583 6530
7536 8455 9961
5th Prize Rs.100/-
0059 1843 2502 2540 2852 4105 5113
6327 6367 8284
6th Prize Rs.50/-
0005 1348 2838 4704 6189 7584 8885
0070 1381 2847 4753 6416 7706 8887
0227 1625 2870 4829 6460 7758 8954
0599 1663 2896 4833 6528 7870 9022
0670 1764 2945 5084 6853 7938 9290
0693 1920 3164 5278 6900 7993 9341
0702 1930 3303 5346 6910 8144 9355
0764 2007 3679 5442 6972 8283 9755
0800 2020 3864 5624 7011 8312 9882
0823 2152 4058 5763 7227 8320 9981
0828 2281 4131 5909 7254 8378
0994 2486 4307 5915 7307 8408
1001 2559 4322 6002 7313 8593
1119 2684 4625 6093 7337 8764
1250 2758 4691 6145 7532 8772

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:23/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 113918
2nd Prize Rs.7000/- 17962
3rd Prize Rs.3500/-
11162 30152 38320 49778 54341
62492 82817 83588 90000 96299
4th Prize Rs.200/-
0915 1878 3284 3667 3909 4755 5830
7565 9315 9376
5th Prize Rs.100/-
0530 0739 2984 3041 3541 5995 7017
8509 9649 9859
6th Prize Rs.50/-
0013 1109 2403 4707 5808 6894 9306
0017 1305 2901 4802 5873 7097 9400
0055 1326 3003 4931 5930 7637 9594
0154 1361 3127 4970 5981 7660 9674
0169 1396 3165 4998 6023 7907 9691
0289 1557 3230 5033 6030 8377 9749
0577 1643 3403 5109 6153 8451 9808
0646 1752 3488 5243 6184 8578 9844
0672 1788 3659 5269 6195 8753 9855
0913 1830 3736 5288 6232 8799 9885
0958 1861 3897 5318 6250 9012
0960 1986 4070 5434 6555 9014
0995 2150 4253 5528 6607 9052
1042 2309 4271 5548 6764 9111
1108 2310 4638 5801 6847 9270

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 783243
2nd Prize Rs.7000/- 33047
3rd Prize Rs.3500/-
06146 16930 21387 46078 51645
54511 57594 75878 77173 87348
4th Prize Rs.200/-
0354 1714 3058 5080 5887 7372 7633
8217 8660 9771
5th Prize Rs.100/-
0722 3600 4065 4854 5043 5098 7333
9223 9226 9313
6th Prize Rs.50/-
0018 1313 2745 4868 6321 8249 9350
0134 1551 2800 4890 6447 8295 9429
0218 1593 2861 4969 6460 8454 9516
0269 1772 2921 4991 6794 8523 9585
0327 2089 2980 5004 6865 8593 9632
0378 2152 3009 5026 6866 8606 9672
0439 2241 3071 5066 6871 8721 9709
0475 2263 3549 5295 6957 8757 9748
0701 2266 3793 5343 7084 8768 9826
0703 2277 3993 5604 7216 8780 9900
0870 2390 4040 5626 7334 8799
1076 2424 4089 5683 7374 8856
1103 2473 4120 5815 7664 9115
1156 2481 4640 6010 7802 9164
1242 2592 4770 6013 7942 9253

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:23/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 638374
2nd Prize Rs.7000/- 58421
3rd Prize Rs.3500/-
01261 02763 13654 20532 46648
68607 69552 76496 87844 94568
4th Prize Rs.200/-
0467 0579 0870 1379 1586 2056 4727
5100 5178 9279
5th Prize Rs.100/-
1514 1885 3022 3148 3776 5507 5759
6277 7560 8386
6th Prize Rs.50/-
0384 2462 3860 5075 6276 8024 9186
0689 2728 3970 5145 6340 8106 9262
0954 2814 4065 5157 6398 8113 9300
1329 2851 4195 5320 6549 8202 9354
1351 2881 4299 5531 6610 8321 9447
1370 2915 4340 5657 6637 8444 9768
1465 2923 4348 5719 6788 8569 9787
1705 3163 4516 5848 6832 8709 9834
1777 3207 4586 5898 6963 8891 9863
1860 3241 4624 5920 7178 8960 9880
1912 3293 4702 6090 7248 8970
2053 3376 4750 6093 7272 9044
2221 3672 4751 6157 7385 9090
2296 3708 4821 6193 7570 9143
2315 3847 5000 6219 7935 9176

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 145603
2nd Prize Rs.7000/- 32414
3rd Prize Rs.3500/-
17732 28026 32860 34690 38722
43501 44057 64629 77981 83058
4th Prize Rs.200/-
0695 3172 4195 4396 4670 5441 5565
5684 5930 7424
5th Prize Rs.100/-
1780 3777 4303 5259 5536 6394 6679
6830 6973 8240
6th Prize Rs.50/-
0053 1613 2835 4756 6856 7708 8856
0214 1617 2941 4769 6893 7741 8962
0219 1666 3141 5057 6911 7748 9026
0355 1728 3191 5230 6937 7830 9143
0372 1767 3287 5304 6971 7860 9235
0406 2043 3571 5461 7205 7892 9397
0565 2161 3599 5508 7387 7994 9658
0601 2266 3818 5600 7430 8105 9695
0696 2302 4329 5785 7464 8145 9770
0702 2304 4437 5992 7494 8150 9935
0730 2326 4461 6132 7531 8153
1080 2417 4491 6318 7594 8262
1157 2465 4518 6360 7595 8357
1292 2647 4569 6568 7696 8604
1339 2726 4704 6688 7706 8847

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:23/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 258449
2nd Prize Rs.7000/- 69832
3rd Prize Rs.3500/-
14419 25370 36518 47230 58934
69601 71420 71835 82234 93120
4th Prize Rs.200/-
0486 0604 1534 1536 1691 5078 5482
6321 6565 7131
5th Prize Rs.100/-
1358 3528 6407 7279 7309 8062 8482
8804 9336 9654
6th Prize Rs.50/-
0163 1321 2734 4158 5929 7272 8981
0166 1440 2766 4362 5939 7274 9013
0184 1475 2771 4398 6159 7295 9017
0225 1533 2805 4575 6293 7384 9379
0281 1551 3081 4911 6553 7563 9490
0334 1621 3474 4918 6557 7824 9507
0428 1715 3501 5137 6564 8030 9536
0672 1806 3522 5211 6574 8048 9658
0813 1917 3577 5555 6643 8236 9803
0898 2038 3644 5569 6932 8461 9932
0951 2077 3685 5659 7008 8491
1016 2151 3884 5766 7048 8583
1026 2612 3887 5775 7078 8606
1104 2636 3927 5840 7106 8790
1143 2717 3942 5841 7235 8894

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 824434
2nd Prize Rs.7000/- 79125
3rd Prize Rs.3500/-
13813 24710 35403 46552 57783
68602 79664 81557 92221 92923
4th Prize Rs.200/-
0665 0951 1066 2133 2376 3268 4057
6559 7166 8342
5th Prize Rs.100/-
0418 1347 1449 1546 1771 1973 3722
6436 8976 9753
6th Prize Rs.50/-
0330 2083 3650 4634 5689 7411 8569
0621 2235 3746 4642 5857 7419 8816
0681 2255 3753 4721 5875 7436 8831
0763 2390 3760 4745 5896 7457 9051
0830 2417 3824 4754 5976 7861 9314
0848 2437 4091 4858 6013 7883 9532
0885 2638 4133 5096 6032 8182 9605
0973 2653 4156 5176 6190 8205 9748
1065 2687 4246 5245 6318 8254 9898
1129 2723 4348 5337 6348 8322 9982
1270 2872 4373 5434 6462 8339
1407 2879 4380 5446 6498 8408
1977 2998 4421 5456 6653 8419
2009 3106 4448 5464 6826 8437
2036 3216 4507 5647 6900 8483

# మాలిక..అమెరికా

≫భావజాలంపై చర్చను తాను అర్థంచేసు కుంటానని, ప్రనపంచంలోనే రెండు ప్రజాస్వామ్య వ్యవస్థ బంధాన్ని గౌరవించడానికి మీరంతా ఇలా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆలోచనల్లో మీ మధ్య పోటీ ఉన్నా దేశంకోసం మాట్లాడే సమయంలో అందరూ ఏకం కావాలని మోడీ సూచించారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి వంటిదని భారత్ అమెరికాలు ప్రపంచానికి మంచి భవిష్యత్తును ఇవ్వడంతోపాటు భవిష్యత్తు తరాలకు మంచి ప్రపంచం అందిస్తాయని అన్నారు. గత ఏడాది భారత్ 75వ స్వాతంత్ర్య దినోతవం జరుపుకుందని గుర్తుచేసారు. 2500 రాజకీయ పార్టీలు, 22 అధికారిక భాషలు, వేల మాండలీకాలు ప్రతి వం దమైళ్లకు మారిపోయే ఆహారపు అలవాట్లు ఉన్నా ఇప్పటికే మేం ఒకే స్వరంగా మాట్లాడతామన్నారు. ప్రపంచంలోని అన్ని మతాలకు భారత్ పుట్టినిల్లు వంటిదన్నారు. గత పదేళ్లలో భారత్‌మూలాలున్న వందమంది సభ్యులు సేవలు అందించారు. ప్రతి ఒక్కరూ భారత అభివృద్ధి, ప్రజాస్వామ్యాన్ని వైవిధ్యాన్ని అర్థంచేసుకోవాలని కోరారు. భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశమని, తాను తొలిసారి అమెరికాకు వచ్చేనాటికి భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉందని, ఇపుడు ఐదో స్థానానికి పెరిగిందన్నారు. భారత్ ఎదిగితే ప్రపంచం మొత్తం పెరుగుతుందన్నారు. భారత్‌లో మహిళలు వేగంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని దేశ త్రివిధ దళాల్లోపనిచేయడంతోపాటు వైమానికరంగంలో అత్యధిక మహిళా పైలట్లు ఉన్నారన్నారు. భారత్ చేపట్టిన అంగారక యాత్రకు మహిళే నాయకత్వం వహించిందని, మహిళారంగాన్ని బలోపేతంచేస్తే దేశంలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఐరోపాలో యుద్ధం బాధాకరమని మోడీ అనానరు. పేద దేశాలు ఈ యుద్ధం తాకిడికి తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. వివాదాలను శాంతియు తంగా పరిష్కరించుకోవాలని సార్వభౌమ త్వాలను, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించాలని సూచించారు. ఇండోపసిఫిక్‌లో దౌర్జన్యాలు, ఘర్షణలు చీకటి మేఘాలు కమ్ముతున్నాయన్నారు. ఈప్రాంత సుస్థిరత్వమే ఇండియా అమెరికా భాగస్వామ్యానికి కేంద్రంగా ఉందని అన్నారు. అమెరికా చట్టసభల్లో ప్రవాస భారతీయుల సంఖ్య మరింతగాపెరగాలని అవకాశాలను అందిపుచ్చుకోవాలనిసూచించారు.

## కత్తులతో పొడిచి వైఎస్సార్సీ కార్యకర్త హత్య

≫ దాన్ని మనసులో ఉంచుకొని ప్రత్యర్థులు కాపుకాచి శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి సంధ్యా సర్కిల్‌లో ఓ జిమ్‌కు వెళ్లి ఇంటికి వెళ్లడానికి మొదటి అంతస్తులో నుంచి కిందికి వస్తుండగా బురకాలో వచ్చిన నలుగురు వ్యక్తులు దారుణంగా పొడిచారు. ఈ ఘటనలో శ్రీనివాసులురెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి తీవ్ర రక్తస్రావంతో పడిపోగా నిందితులు పారిపోయారు. అయితే తుది శ్వాసతో కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాసులురెడ్డి హత్య చేసిన వారు పారిపోతుండడం చూసి లేచి కొద్దిదూరం నడిచి కుప్పకూలిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అతని భార్య మౌనిక హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని స్థానికులు, పోలీసుల సహాయంతో రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి రిమ్స్‌లోని మృతదేహాన్ని పరిశీలించి హత్య జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి హత్యచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొనే విధంగా ఆదేశించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే గతంలో శ్రీనివాసులురెడ్డితో కలిసి భూ దందాలు, సెటిల్ మెంట్‌కు పాల్పడిన అదే పార్టీకి చెందిన అతని వర్గానికి చెందిన వారిలో ఇరువురు ఈ హత్యకు ప్రధాన పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రాజారెడ్డివీధికి చెందిన ఇతని సన్నిహితుడు, అలాగే దేవుని కడపకు చెందిన మరో వ్యక్తి కూడా ఈ హత్యకు ప్రధాన సూత్రదారులుగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీనివాసులురెడ్డి, మరికొందరు రిమ్స్ పరిధిలో సి.కె.దిన్నె మండలం పబ్బాపురం, సిద్దవటం మండలం భాకరాపేట తదితర ప్రాంతాల్లో ఈ భూ కబ్జాలకు పాల్పడి సెటిల్‌మెంట్‌లు, దందాలకు పాల్పడినట్లు హత్య జరిగిన తీరును బట్టి రిమ్స్ మార్చురీ వద్ద వల్లూరు గ్రామానికి చెందిన కొందరు చర్చించుకోవడం గమనార్హం. సమాచారం తెలుసుకున్న కడప వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, వారి సిబ్బంది అక్కడికి చేరుకొని స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీని పరిశీలించి జిమ్ సెంటర్, ఇతర ప్రాంతాల్లో హత్య జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే కడప డీఎస్పీ షరీఫ్ ఘటనా స్థలానికి చేరుకొని సీఐతో చర్చించి ముద్దాయిలతను త్వరలో అదుపులోకి తీసుకొనేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీనివాసులురెడ్డికి 16సంవత్సరాల క్రితం ఖాజీపేట మండలం తిప్పాయపల్లెకు చెందిన మౌనికతో వివా హం జరిగింది. శ్రీనివాసులురెడ్డికి భార్య మౌనికతో పాటు కుమారులు పెద్ద మహదీప్‌రెడ్డి, ప్రభాస్‌రెడ్డి అనే ఇద్దరు కుమారులున్నారు. మహదీప్ 9,ప్రభాస్‌రెడ్డి 7 తరగతి చదువుతున్నారు. సమాచారం రిమ్స్ మార్చురీ వద్ద భార్య, తల్లి, బంధువుల రోధనలు మిన్నంటాయి.

**శ్రీనివాసులురెడ్డి హత్యకు నారా లోకేష్ కుట్ర:** శ్రీనివాసులురెడ్డి హత్యలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర ఉన్నట్లు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. ఇటీవల కాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కడప నగరంలో తన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ హత్యకు కుట్ర జరిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఆలయ నిర్మాణాలకు రూ.120కోట్లు

≫ రు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు,పాండిచ్చేరి రాష్ట్రాలలో 139కోట్ల రూపాయలతో పురాతన ఆలయాల పున:నిర్మాణం చేశామని తెలిపారు. 2,273ఆలయాలు, గోశాలలు, భజనమందిరాలు నిర్మాణానికి 227కోట్లు కేటాయించామని చెప్పారు. రాజకీయ ఆరోపణలు తప్ప ఒక్క దాతకూడా విరాళాలపై ఆరోపణలు చేయలేదన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఆరోపణలుచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, విహెచ్‌పి నేతలు తనను కలిసినపుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపినట్లు తెలిపారు. ఎవరైనా నిరాధార ఆరోపణలు చేసే ముందు లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకోవాలని ఇఒ ధర్మారెడ్డి కోరారు.

## వారం - వర్జ్యం

**24-6-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆరుద్ర
షష్ఠి సా.06-32; పుబ్బ పూర్తి
వర్జ్యం మ.01-36 ల 03-21
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** చోర భయం పొంచి వుంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**తుల:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**వృశ్చికం:** ప్రశాంతత కరువవుతుంది. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**ధనుస్సు:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**కుంభం:** ఉన్నతాధికారం లభిస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14